www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 1 జులై 2025 5 ఏలూరు

పోలవరం స్పిల్ వే నుంచి 34,426 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి - పోలవరం

గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో జల వనరుల శాఖాధికారులు సోమవారం పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే నుంచి 34,426 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో, ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉప నదులు, కొండవాగుల నీరు గోదావరిలో కలిసి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ వస్తుంది. అదనంగా వస్తున్న నీటిని ప్రాజెక్టు స్పిల్ వే లో 48 గేట్లు, స్లూయిజ్ గేట్ల నుంచి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 26.200 మీటర్లు, దిగువన 17.000 మీటర్లు, ఎగువ కాపర్ డ్యామ్ కి ఎగువన 26.250 మీటర్లు, దిగువ కాపర్ డ్యామ్ దిగువన 14.200 మీటర్లు, ఎగువ, దిగువ కాపర్ డ్యామ్ ల మధ్య 15,390 మీటర్లు నీటిమట్టం నమోదైంది. పోలవరం ప్రాజెక్టు దిగువన గోదావరి నీటిమట్టం 14.457 మీటర్లు నమోదైనట్లు సిబ్బంది అధికారులు తెలిపారు.

పంచాయతీలపై పర్యవేక్షణ ఏదీ..!

నిధుల ఖర్చుపై అనేక ఆరోపణలు

లక్షల సంఖ్యలో ఆడిట్ అభ్యంతరాలు

సమాధానాలు ఇవ్వకుండా కార్యదర్శులు కాలక్షేపం

రూ.వందల కోట్లు ఖర్చుపై అయోమయం

ప్రజల సొమ్ము భారీగా దుర్వినియోగం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పల్లెలకు పట్టుకొమ్మలుగా ఉండాల్సిన పంచాయతీలపై పర్యవేక్షణ అనేది లేకుండాపోయింది. పంచాయతీల్లో జరిగే తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు వంటి పనుల గురించి జిల్లా అధికారుల సమీక్షలు నిర్వహించడం తప్ప నిధుల ఖర్చుపై కనీస పర్యవేక్షణ ఉండటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లాలో 27 మండలాలు ఉండగా 547, పశ్చిమగోదావరి జిల్లాలో 20 మండలాల్లో 409 పంచాయతీలు ఉన్నాయి. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీలదే కీలక పాత్ర. ప్రజల నుంచి వచ్చే పన్నుల వసూళ్లు, చెరువుల వేలం పాట ద్వారా వచ్చే ఆదాయం, ఫలసాయాలు అందే చెట్లు, మార్కెట్ వేలం పాటలతో వచ్చే ఆదాయం, ఆర్థిక సంఘం నిధులు ఇలా పంచాయతీలకు ఏటా పెద్దఎత్తున నిధులు వస్తుంటాయి. వీధిదీపాలు, పారిశుధ్యం తాగునీరు వంటి కార్యక్రమాలు గ్రామాల్లో కీలకంగా ఉంటాయి. పంచాయతీకి వస్తున్న నిధుల ఖర్చుపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్పంచులు, కార్యదర్శులు, మండలాల్లోని అధికారులు ఒక్కటై నిధులను పెద్దఎత్తున దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. పంచాయతీలకు వస్తున్న ఆదాయానికి.. అక్కడ జరుగుతున్న పనులకు ఏమాత్రం సంబంధం లేకుండాపోతుంది. పన్నులు, నీటి కుళాయిలపై వచ్చే ఆదాయానికి సంబంధించి మాత్రమే కొంతమేర కచ్చితంగా లెక్కలు ఉంటున్నట్లు, చెరువులు, చెట్లు, మార్కెట్ పాట వంటి వాటి నుంచి వచ్చే ఆదాయాన్ని పూర్తిస్థాయిలో చూపకుండా తప్పుడు లెక్కలు చూపిస్తున్నట్లు జనం గోగ్గలు పెడుతున్నారు. ఇటీవల కాలంలో నిధుల దుర్వినియోగంపై ద్వారకాతిరుమల, భీమడోలు వంటి వంటి అనేక పంచాయతీలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పలు పంచాయతీల అధికారులపై చర్యలు తీసుకున్నారు. పంచాయతీ నిధుల ఖర్చుపై ప్రతియేటా ఆడిట్ అధికారులు ఆడిట్ నిర్వహిస్తారు. ఏలూరు జిల్లాలో 547 పంచాయతీల పరిధిలో దాదాపు రెండు లక్షలకుపైగా అభ్యంతరాలను ఆడిట్ అధికారులు లేవెనెత్తారు. ఆ నిధులకు సంబంధించి ఖర్చులపై ఇప్పటికీ పంచాయతీ కార్యదర్శులు స్పష్టత ఇవ్వలేదని తెలుస్తోంది. దాదాపు రూ.200 కోట్లకుపైగా సొమ్ముకు సంబంధించి అభ్యంతరాలు వచ్చినట్లు తెలిసింది. పశ్చిమగోదావరి జిల్లాలోని పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇంత పెద్దఎత్తున ఆడిట్ అభ్యంతరాలు వస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది.

నాయకులతో కుమ్మక్కై అధికారులు అడ్డదారులు

పంచాయతీ పాలకులతో కార్యదర్శులు మిలాఖత్ కావడంతో భారీగా అవకతవకలు జరుగుతున్నట్లు చర్చ నడుస్తోంది. మండలంలో ఉండే ఇఒపిఆర్‌డి, డివిజన్ల అధికారులు పంచాయతీలపై నిరంతర పర్యవేక్షణ చేసి జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అది జరగడం లేదని స్పష్టమవుతోంది. పలు పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై స్థానిక ప్రజానీకం పిజిఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేసిన తర్వాతే బహిర్గతమైన పరిస్థితి ఉంది. నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదులు వచ్చిన తర్వాత విచారణకు వెళ్లిన అధికారులు సైతం సరిగా చేయడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. బ్లీచింగ్, వీధి దీపాలకు సంబంధించిన ఖర్చుల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. కొనుగోలు చేసిన సరుకుకు.. బిల్లులకు సంబంధం ఉండటం లేదని తెలుస్తోంది. ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేస్తున్న నాయకులు, ఆ సొమ్ము కోసం నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు అందుకు వత్తాసు పలకడంతో పంచాయతీల్లో అవినీతి 'మూడు పువ్వులు.. ఆరు కాయలు' అన్నట్లు సాగిపోతుందనే చర్చ నడుస్తోంది. పంచాయతీ నిధుల ఖర్చులపై నిరంతర పర్యవేక్షణ లేకపోతే గ్రామాల్లో అభివృద్ధి మరింత కుంటుపడే పరిస్థితి ఏర్పడనుంది. జిల్లా ఉన్నతాధికారులు ఆడిట్ అభ్యంతరాలపై వెంటనే సమీక్ష నిర్వహించి నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

ధర్నాలో నినదిస్తున్న నేతలు, గిరిజనులు

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

వివాదాల్లో ఉన్న భూములను ఆర్‌అండ్‌ఆర్‌లో కొనుగోలు చేయొద్దు

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

వివాదాల్లో ఉన్న భూములను ఆర్‌అండ్‌ఆర్‌లో కొనుగోలు చేయొద్దని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కారం భాస్కర్ అధ్యక్షత వహించారు. ధర్నాకు సంఘీభావం తెలిపిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ గిరిజనుల సాగులో ఉన్న 1/70 చట్ట భూములను, వివాదాల్లో ఉన్న భూములను అక్రమ పద్ధతిలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు భూమికి భూమి కింద సేకరిస్తున్నారన్నారు. ఈ భూసేకరణను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మిగులు భూములను ప్రాజెక్టు నిర్వాసితులకు భూమికి భూమి కింద ఇవ్వాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాల్సిన భూమి కన్నా అదనంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో భూసేకరణ చేసిందని, సదరు భూమి కొంతమంది పెత్తందారులు అధికారులు, నేతల అండతో లీజుకు ఇచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారన్నారు. ఈ భూమిని బయటికు తీసి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు భూమికి భూమిగా ఇవ్వాలన్నారు. తద్వారా కొత్తగా భూసేకరణ అవసరం లేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రొటెక్షన్ ఆర్డర్లు రద్దు చేయాలని, వివాదాల్లో ఉన్న భూముల్లో రికార్డు (టైటిల్ వెరిఫికేషన్) పరిశీలన చేయాలన్నారు. గిరిజనులకు సంబంధించిన రికార్డు పరిశీలించకుండా ఆర్‌డిఒ, తహశీల్దార్లు ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇస్తున్నారని, ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇచ్చే అధికారం ఏజెన్సీ ప్రాంతంలో వారికి లేదని అన్నారు. గిరినేతరులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి గిరిజన చట్టాలు తుంగలో తొక్కుతున్నారని, గిరిజనులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టం అమలు చేయాలని ఎపి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం వచ్చి నేటికి 19 సంవత్సరాలైనా ఆదివాసీలకు పట్టాలివ్వడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమీసాలు లెక్కిస్తున్నాయని అన్నారు. చట్టం ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు గిరిజనులను వేధిస్తున్నారన్నారు. అన్ని గ్రామాల్లో ఆర్‌ఓఎఫ్ఆర్ గ్రామ సభలు నిర్వహించి అర్హులకు పట్టాలిచ్చేటట్లు చర్యలు చేపట్టాలని అన్నారు. జిఒ నెం.30 అమలు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు వేసుకున్న గిరిజనులందరికీ పట్టాలిచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తెల్లం దుర్గారావు, పోలోజు నాగేశ్వరరావు, మడకం సుధారాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జీవరత్నం, నేతలు చంద్రు బుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

హామీల్లో 90 శాతం అమలు..

రెండు నెలల్లో టిడ్కో ఇళ్లు అందజేత

రోడ్లు, డ్రెయిన్లు, బ్రిడ్జి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

గ్రీవెన్స్ ద్వారా రికార్డుస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారం

'ప్రజాశక్తి'తో ఏలూరు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి)

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్, సిటీ

ఏలూరు నియోజకవర్గ ప్రజలకు తాను ఇచ్చిన హామీలు ఏడాదిలోనే 90 శాతం అమలు చేసినట్లు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, బ్రిడ్జి వంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని, రెండు నెలల్లో టిడ్కో ఇళ్లు అందిస్తామని, డిగ్రీ కాలేజీ భవనం పూర్తి చేసేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నామని వివరించారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు తెలిపారు.

ప్రశ్న: నియోజకవర్గంలో మీరు ఇచ్చిన హామీలు ఎంతవరకూ అమలు చేశారు? కార్పొరేషన్ ప్రజల ఇబ్బందులు ఎంతవరకూ పరిష్కరించారు?

ఎంఎల్ఎ: ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశాం. ముఖ్యంగా రోడ్లు, డ్రెయిన్లు, బ్రిడ్జిలు వంటి వాటిపై దృష్టి పెట్టాను. శనివారపుపేట బ్రిడ్జి, పంపుల చెరువు వద్ద కాలువపై బ్రిడ్జి మంజూరు చేయడమే గాక పంపుల చెరువు వద్ద పనులు ప్రారంభమయ్యాయి. సుందరయ్య కాలనీ, బిషప్ హౌస్ రోడ్, ఆర్ఆర్ పేట రోడ్డు, నూకాలమ్మ గుడి రోడ్డు, ఏడు గోరీల సెంటర్ రోడ్డుతోపాటు మేజర్ రోడ్లన్నీ పూర్తి చేశాం.

ప్రశ్న: వంగాయగూడెం నుంచి కేన్సర్ హాస్పటల్‌కు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. ఆ రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తయ్యే అవకాశం ఉంది?

ఎంఎల్ఎ: ఆ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభించాం. పెదపాడు వైపు నుంచి పనులు ప్రారంభించి ఏలూరు వైపునకు వేసుకొస్తుండటం వల్ల ఇంకా కేన్సర్ హాస్పిటల్ వద్దకు రాలేదు. త్వరలోనే పూర్తవుతుంది.

ప్రశ్న : ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాల పరిస్థితి ఏమిటి?

ఎంఎల్ఎ: డిగ్రీ కాలేజీ భవనాల కోసం ఉష స్కీములో ప్రయత్నించినా అవ్వలేదు. ప్రత్యేక నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా నిధులు సాధించి భవన నిర్మాణం పూర్తి చేస్తాం.

ప్రశ్న: ఏలూరులో శానిటేషన్ అధ్వానంగా ఉందనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ఎంఎల్ఎ: ఏలూరులో ఎక్కువగా ప్లాస్టిక్ వినియోగం వల్ల డ్రెయినేజీలు పూడికతో నిండిపోతున్నాయి. ఈ విషయంలో ప్రజలు కొంత సహకరించాలి. భవనాలు, అపార్టుమెంట్ల ముందు ర్యాంపులు ఏర్పాటు చేసుకోవడం వల్ల డ్రెయినేజీలు తీసే అవకాశం ఉండడం లేదు. ర్యాంపులు తొలగించాలని ఆదేశాలిచ్చాం. చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన ఆటోలకు ఖర్చు ఎక్కువ అవ్వడం వల్ల మూడు నెలలు రద్దు చేశాం. మళ్లీ ఇప్పుడు రెండు డివిజన్లకు కలిపి ఒక ఆటో ఏర్పాటు చేశాం. తొమ్మిది కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేశాం. సిబ్బంది కొరత ఉండటంతోపాటు, కొత్త వారిని తీసుకోవడానికి ప్రొవిజన్ లేదు.

ప్రశ్న: వర్షం వస్తే నగరంలోని ఆర్ఆర్ పేట, పవర్‌పేట వంటివి మునిగిపోతున్నాయి. వీటికి శాశ్వత పరిష్కారం ఉందా?

ఎంఎల్ఎ: గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి చాలా మెరుగుపడింది. డ్రెయినేజీలు పూడిక తీయడం వల్ల రోడ్లు మునిగినా అరగంటలో క్లియర్ అవుతున్నాయి. జాలిపూడి డ్రెయిన్ కోసం టెండర్లు పిలిచాం. ఆ డ్రెయినేజీ ప్రక్షాళన చేస్తే ఏలూరుకు చాలా వరకూ సమస్య తీరిపోతుంది.

ప్రశ్న: నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీనిపై ఏమైనా ప్రణాళికలు రూపొందించారా?

ఎంఎల్ఎ: ట్రాఫిక్‌పై ఎస్‌పితో మాట్లాడాం. ముఖ్యంగా ఎన్ఆర్‌పేటలో స్కూల్స్, కాలేజీ బస్సుల వల్ల విపరీతమైన ట్రాఫిక్ ఉంటుంది. వాటిని ఊరు బయట ఉండేలా చర్యలు తీసుకోవాలి. నగరంలో ఇక ఎలాంటి కొత్త పాఠశాలలకూ అనుమతివ్వొద్దని ఇప్పటికే డిఇఒకు సూచించాం.

ప్రశ్న: టిడ్కో ఇళ్ల కోసం లబ్ధిదారులు ఇప్పటికే అప్పుల పాలై ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. వాటిని లబ్ధిదారులకు ఎప్పటికిస్తారు?

ఎంఎల్ఎ: టిడ్కో ఇళ్లు దాదాపు 3,500 సిద్ధం చేస్తున్నాం. రెండు నెలల్లో లబ్ధిదారులకు వాటిని అందిస్తాం. గత ప్రభుత్వంలో స్థలాలు తీసుకున్న వారికి టిడ్కో ఇళ్లను రద్దు చేశాం.

ప్రశ్న: ఏలూరు కార్పొరేషన్‌లో విలీనం చేసిన వెంకటాపురం, కొత్తూరు ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో సుద్ధ నీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారికి గోదావరి జలాలు అందించడానికి ప్రయత్నిస్తున్నారా?

ఎంఎల్ఎ : విలీన గ్రామాల ప్రజలందరికీ గోదావరి జలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: కుమ్మరిరేవు ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్నారు. మీరు ఏం చర్యలు తీసుకోబోతున్నారు?

ఎంఎల్ఎ: ప్రస్తుతానికి వారికి ఎలాంటి ఇబ్బందీ లేదు. పట్టాలు లేకపోయినా అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. ఆ భూమి దేవాదాయ శాఖకు సంబంధించింది. అక్కడ పట్టాలు ఇవ్వాలంటే అంతే భూమిని వేరేచోట కొని దేవాదాయ శాఖకు అప్పగించాలి. ఈ విషయంలో నేను ఎన్నికల సమయంలో ఆ పట్టాల హామీ ఇవ్వలేదు.

ప్రశ్న: ఏలూరు సర్వజన ఆసుపత్రిలో సేవలు అధ్వానంగా ఉన్నాయని, ప్రతి చిన్నదానికీ విజయవాడ రిఫర్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీన్ని ఏమైనా సరిదిద్దే పరిస్థితి ఉందా?

ఎంఎల్ఎ: వైద్య కళాశాల పరిధిలోకి వెళ్లిన తర్వాత కొంత ఇబ్బంది వస్తున్న మాట వాస్తవమే. అయితే 32 వైద్యుల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. త్వరలో అన్ని పరిస్థితులూ చక్కబెట్టేందుకు చర్యలు చేపడుతున్నాం.

ప్రశ్న: ఏలూరు కార్పొరేషన్‌లో ఉద్యోగులు ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకుపోయి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. హెల్త్ ఆఫీసర్ పోస్టు భర్తీ చేసే అవకాశం ఉందా?

ఎంఎల్ఎ: ఇప్పటికే కార్పొరేషన్‌లో అందర్నీ మార్చారు. హెల్త్ ఆఫీసర్ పోస్టు భర్తీకి త్వరలో చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: ఏలూరు ఎంపీ సహకారం ఎలా ఉంది?

ఎంఎల్ఎ: మా ఇద్దరి మధ్య సహకారం నూరుశాతం సంతృప్తికరంగా ఉంది. ఏ సమస్య వచ్చినా ఆయన దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తున్నారు. అలాగే ఆయన నా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నాను.

ప్రశ్న: కొత్త పింఛన్లు అందక అర్హులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంఎల్ఎ: నేను వచ్చిన తర్వాత 360 కొత్త పెన్షన్లు ఇచ్చాం. ఇంకో వెయ్యి పెన్షన్లు ప్రభుత్వం మంజూరు చేస్తే ప్రజలు తృప్తిపడతారు. త్వరలో అర్హులందరికీ వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: వ్యక్తిగతంగా మీ దగ్గరకు వచ్చేవారికి ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తున్నారు?

ఎంఎల్ఎ: గ్రీవెన్స్ ద్వారా రికార్డ్ స్థాయిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తున్నాను. ఈ ఏడాది 80 మందికి వివిధ కళాశాలలో సీట్లు ఇప్పించడమేగాక ఆర్థిక సహాయం కూడా చేశాం. అనేకమంది కేన్సర్ రోగులకు ఆర్థిక సహాయం చేశాం. మెరిట్, పేద విద్యార్థులకు లాప్‌ట్యాప్‌లు అందించాం. వికలాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రై సైకిళ్లు వంటివి ఏర్పాటు చేశాం.

ప్రశ్న: ఏడాది పాలనలో మీరు చేయలేకపోయిన పనులు ఏమైనా ఉన్నాయా?

ఎంఎల్ఎ: అలాంటివేమీ లేవు. నూరు శాతం సంతృప్తితో ఉన్నాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేశాం.

అర్జీలను నిర్ణీత గడువులో పరిష్కరించాలి

పిజిఆర్‌ఎస్‌లో 302 అర్జీలు రాక

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్)లో అందిన అర్జీల పరిష్కారం నాణ్యతతో అర్థవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్)లో ఆమె ప్రజల నుంచి 302 అర్జీలను స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఒ వి.విశ్వేశ్వర రావు, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఎం.ముక్కంటి ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్‌లో అర్జీదారుల నుండి స్వీకరించిన ప్రతి అర్జీ పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బాధ్యతతో పని చేయాలన్నారు. అందిన అర్జీల పరిష్కార తీరు నాణ్యతతో ఉండాలని, రీఓపెనింగ్ అయ్యేందుకు ఆస్కారం లేకుండా ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలు అర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఉంగుటూరు మండలం కాకర్లమూడి తోటరామచం ద్రాపురానికి చెందిన యడవల్లి జగ్గయ్య అర్జీనిస్తూ వ్యవసాయ భూమి పక్కన చెరువులు తవ్వడం వల్ల, ఆ చెరువుల నీరు తమ పొలాల్లోకి వచ్చి పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరుకు చెందిన మహ్మద్ అబ్దుల్ అజీమ్ ఎంఎకెఎ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న దృష్ట్యా వెంటనే టీచర్లను నియమించాలని కోరారు.

9న సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ జులై 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె పిలుపును జిల్లాలో విజయవంతం చేసేందుకు సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. లింగరాజు, ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విడనాడాలని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా పట్టణ, మండల కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలో వందలాదిమంది ఉద్యోగ కార్మికులతో ప్రదర్శన, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం మార్పు పేరుతో కాలరాస్తుందని వారు విమర్శించారు. సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును, చాలా చట్టాలను కార్మిక వర్గానికి దూరం చేస్తూ, కార్పొరేట్లకు, ప్రయివేట్ యాజమాన్యాలకు లబ్ధి చేకూర్చే విధానాలను చేపట్టిందని వారు విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను కార్పొరేట్లకు, ప్రయివేటు వ్యక్తులకు కారుచౌకగా మోడీ ప్రభుత్వం అప్పగిస్తుందని వారు తెలిపారు. అందులో భాగంగానే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.రాజు, ఎం.నాగమణి, వివిఎన్.ప్రసాద్, కె.విజయలక్ష్మి, ఎస్.రాంబాబు, వై.సాయికిరణ్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ హాస్టల్ నిర్మాణానికి 2.20 ఎకరాల స్థలం

త్వరలో క్లాప్ వెహికల్స్ బకాయిల చెల్లింపు

ఏలూరు మున్సిపల్ సమావేశంలో ఆమోదం

మాట్లాడుతున్న మేయర్

సమావేశంలో సభ్యులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎజెండాలో పొందు పరిచిన పది అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ కాలేజీ విద్యార్థుల హాస్టల్ నిర్మాణం కోసం 2.20 ఎకరాల స్థలాన్ని ఇచ్చేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. అల్లూరి సీతారామరాజు స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు స్టేడియంలో అల్లూరి సీతారామరాజు విగ్రహ ఏర్పాటుకు అనుమతించినట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణకు ఉపయోగించే క్లాప్ వెహికల్స్‌కు సంబంధించిన బకాయిలు రూ.3.12 కోట్లు చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదించినట్లు చెప్పారు. రూ.5.14 కోట్లతో దెందులూరు సమీపంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు బండ్ పున:నిర్మాణం, గట్లు బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. 2023-24 సంవత్సరాలకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు రెండో ఇన్‌స్టాల్‌మెంట్‌లో టైడ్, అన్ టైడ్ గ్రాంట్ కింద వచ్చిన నిధులతో నిర్వహించే పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. స్థానిక అశోక్ నగర్‌లో ఉన్న శాంతి వనం అశోక్ నగర్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి, మెయింటినెన్స్ బాధ్య తలు సొసైటీ వారికి అప్పగించామని చెప్పారు. కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభ వాని, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కమిషనర్ ఎ.భానుప్రతాప్, అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, ఎంఇ ఇ.సురేంద్రబాబు, అన్ని సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో రసాభాస

వైసిపి కార్పొరేటర్లు నగరంలో ఉన్న రోడ్లు, డ్రెయిన్ల సమస్యలపై మేయర్‌ను వివరణ కోరగా ఎజెండాలో లేని అంశాన్ని మాట్లాడడానికి వీల్లేదని మేయర్ అన్నారు. దీంతో మాజీ డిప్యూటీ మేయర్ గుడిదేసి శ్రీను మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కార్పొరేటర్లు మాట్లాడకూడదని ప్రశ్నించారు. దీనికి జీరో అవర్ పెట్టాలని కోరగా మేయర్ మాట్లాడుతూ వారం రోజుల క్రితం ఎజెండాను ఇస్తే, చూసుకొని జీరో అవర్ కావాలని కోరాలి కదా అని అన్నారు. దీంతో సభలో కొంత రసాభాస నెలకొంది.

పామాయిల్, పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎంపీ పుట్టా మహేష్‌కుమార్

మాట్లాడుతున్న ఎంపీ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

పామాయిల్, పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. శాంతినగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీ సోమవారం పామాయిల్, పొగాకు రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెదవేగిలోని పామాయిల్ ఫ్యాక్టరీని ప్రయివేటీకరించొద్దని, పామాయిల్‌కు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. పొగాకు రైతులు మాట్లాడుతూ ఎన్ఎల్ఎస్‌లో పండించే వర్జీనియా పొగాకుకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉందని, ఈ పంటపై లక్షలాది మంది రైతులు, కూలీలు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గుంటూరు పొగాకు బోర్డు కార్యాలయంలో ఇటీవల జరిగిన పాలకవర్గ సమావేశంలో 49.70 ఎన్ఎల్ఎస్ ప్రాంతానికి 48.6 ఎంకేజీఎస్ పండించేందుకు అనుమతించినట్లు తెలిసిందని, తద్వారా బ్యారన్ ఒకటికి 35 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని రైతులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. ఎకరాలు తగ్గిస్తే ఉడికింపు ఖర్చు, ముఠా, కూలీలు తదితర ఖర్చు పెరిగిపోతుందని, బ్యాంకు రుణాల చెల్లింపులు కూడా కష్టమవ్రుతుందని, లైసెన్స్‌పై పండే అదనపు పంటకు పెనాల్టీలు, లేదా లైసెన్స్‌లు తీసుకోవడం ద్వారా తమకు అదనపు ఖర్చవుతుందని రైతులు వివరించారు. ఇప్పటికే రైతాంగం 2025-26 పంట కాలానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకున్నందున కోటా పెంచాలని ఎంపీకి విన్నవించారు. ఎంపీ మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటా ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు

ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్

ప్రజాశక్తి ఏలూరు స్పోర్ట్స్

జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 45 ఫిర్యాదులు అందాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఎస్‌పి ఫిర్యాదులను స్వీకరించి మాట్లాడారు. ఈ వారం కూడా మొత్తం ఫిర్యాదులను ఎఐ టెక్నాలజీ ద్వారా నమోదు చేశామని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులకు ఉచిత భోజన సౌకర్యాన్ని సత్యసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డిఎస్‌సి పరీక్షకు 366 మంది హాజరు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మెగా డిఎస్‌సి-2025 పరీక్షలు సోమవారం ఏలూరులో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో జరిగిన పరీక్షకు 181 మందికి 177 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు. సిఆర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 200 మందికి 189 మంది హాజరు కాగా 11 మంది గైర్హాజరయ్యారు. ఏలూరు ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్ష జరగలేదు. రెండు కేంద్రాల్లో కలిపి మొత్తం 381 మందికి 366 మంది హాజరు కాగా 15 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం మూడు కేంద్రాల్లో పరీక్షలు జరగలేదు.

లీజు చెల్లించి, చెరువు ఖాళీ చేయాలి

లేకుంటే పంటను స్వాధీనం చేసుకుంటాం

సింగనపూడి ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు

ప్రజాశక్తి - మండవల్లి

లీజు చెల్లించి, చెరువు ఖాళీ చేసి అప్పగించాలని, లేకపోతే చెరువులో ఉన్న పంటను స్వాధీనం చేసుకుంటామని ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ సభ్యులు హెచ్చరించారు. మండలంలోని సింగనపూడిలో ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ భూమిని దళితులు స్వాధీనం చేసుకుని నిర్వహిస్తున్న భూసాధన పోరాటం సోమవారంతో మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పెద్దింటి మడపతి కృష్ణప్రసాద్ లీజులు చెల్లిస్తామని భూములు తీసుకుని సాగు చేసుకుంటూ లీజు ఇవ్వకుండా దళితులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. దళితుల సహనాన్ని పరీక్షించవద్దని, వెంటనే లీజులు చెల్లించాలని, చెరువును ఖాళీ చేసి దళితుల భూములను దళితులకు అప్పగించాలని, లేకుంటే చెరువులో ఉన్న పంటను సైతం పట్టుకుని లీజులకు జమ చేసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కె.జగదీష్, కార్యదర్శి కుమార్, సొసైటీ సభ్యులు పకీరు దావీదు, పక్కిరి ప్రసాద్, పక్కిరి బాబు, ఆనందరావు, పక్కిర పౌలు, శివ, బొడ్డు చింతయ్య, మెరుగు సునీత, వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

తమకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మండలంలోని పంగిడిగూడెం గ్రామంలో ఇళ్లస్థలాలు లేని దళితులు, పేదలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల నుంచి ఇంటి స్థలం కావాలని ప్రభుత్వానికి, అధికారులకు అనేకమార్లు దరఖాస్తులు పెట్టుకున్నా నేటికీ మంజూరు చేయలేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అందుగుల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో జిల్లా అధ్యక్షుడు ఎ.రవి మాట్లాడారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల తొమ్మిదో తేదీన పంగిడిగూడెం గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శికి వ్యక్తిగత దరఖాస్తులు, అర్జీలు అందించి ఉమ్మడి దరఖాస్తులు ఇవ్వగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా కృషి చేస్తామని చెప్పారన్నారు. నేటికీ పరిష్కారం కాలేదన్నారు. ఆర్‌డిఒ జోక్యం చేసుకుని మూడు సెంట్ల ఇంటి స్థలం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ శేఖర్‌కు వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు వై.నాగేంద్రరావు, ఎ.బాలరాజు, కె.సుబ్బారావు, జి.సూర్యకరం, ఎం.ఆశోక్‌కుమార్, ఎం.సురేష్, ప్రసాద్, ఎం.కుమారి, ఎ.కాంతమ్మ, కె.భారతి, జి.మరియమ్మ, ఎస్.నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌జియుకెటిలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలైంది. జూన్ 30, జులై ఒకటో తేదీల్లో నూజివీడు, ఇడుపులపాయ క్యాంపస్‌లకు ఎంపికైన విద్యార్థులకు ఆయా క్యాంపస్‌లలోనే కౌన్సెలింగ్ మొదలైంది. అందులో భాగంగా సోమవారం నూజివీడు ఆర్‌జియుకెటి ఎస్‌ఎసి ఆడిటోరియంలో మొదటి రోజు అడ్మిషన్ ప్రక్రియ మొదలైంది. మొత్తం 505 మంది విద్యార్థులకు కాల్ లెటర్లు పంపించగా 446 మంది విద్యార్థులు రిపోర్ట్ చేశారు. వారిలో 437 మంది అడ్మిషన్ పొందారు. వారిలో 126 మంది అబ్బాయిలు, 311 మంది అమ్మాయిలు ఉన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి ఆర్‌జియుకెటి వైస్ ఛాన్సలర్ అమరేంద్రకుమార్ మాట్లాడుతూ ఆర్‌కెవ్యాలీలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సెలింగ్‌కు హాజరైన వారిలో ఎస్.దివ్యశ్రీ, పుట్ల వెంకటభార్గవి, జి.మనోజ్‌కుమార్, టి.సుహితలను అభినందించి వారికి ప్రవేశాల పత్రాలు అందించారు. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో దూర ప్రాంతాల నుంచి అడ్మిషన్ కోసం వచ్చే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నూజివీడు బస్టాండ్ నుంచి క్యాంపస్‌కు చేరుకోవడానికి బస్సు సౌకర్యం కల్పించినట్లు అకడమిక్ డీన్ డాక్టర్ ఎస్.చిరంజీవి తెలిపారు.

నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కారం

సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అర్జీల ద్వారా అందించిన సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించనున్నట్లు సబ్ కలెక్టర్ బచ్చు స్మరణ్‌రాజ్ తెలిపారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. నూజివీడు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సబ్ కలెక్టర్‌కు అందించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు అన్ని సమస్యలు పరిష్కరించనున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.

పద్మావతికి ఘన సత్కారం

ప్రజాశక్తి - ముసునూరు

మండల పరిధిలోని చెక్కపలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయిని దాట్ల పద్మావతి ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ బివిఎస్.సబ్బారావు, హెచ్ఎం అల్లాబక్షు మాట్లాడారు. యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పద్మావతికి రావాల్సిన ఆర్థిక సౌకర్యాలు, ఆడిట్ ఆఫీసు నుంచి డిక్లరేషన్ ఫారం యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు జివి.రావు, పద్మ కిషోర్, గంగాయుడు, రాంబాబు, అనురాధ ఆధ్వర్యంలో అందించారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏడాదికి ఒక్కసారి వచ్చే గురు పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షబ్నం సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మూడు డిపోల నుంచి ఈ నెల ఎనిమిదో తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి బస్సులు బయలుదేరి తొమ్మిదో తేది శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం దర్శనం అనంతరం ఆరోజు రాత్రికి అరుణాచలం చేరుకుంటాయని, పదో తేదీ ఉదయం గిరి ప్రదక్షిణ అనంతరం కంచి కామాక్షి దర్శనం అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుకుంటాయని తెలిపారు. ఈ బస్సులకు టిక్కెట్టు ఒక్కొక్కరికి రూ.మూడు వేలు నిర్ణయించామని, మిగిలిన ఖర్చులు ప్రయాణికులు ఎవరికి వారే భరించాలని తెలిపారు. యాత్రికుల కోరికపై ఆషాడ, శ్రావణ మాసం సందర్భంగా ప్రతి ఆదివారం సప్తమాతృగా దర్శనం ప్రత్యేక టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేశామని, ఈ బస్సులు మూడు డిపోల నుంచి తెల్లవారుజామున నాలుగు గంటలకు బయలుదేరి కొల్లేటికోట పెద్దింట్లమ్మ, భీమవరం మావుళ్లమ్మ, పెనుగొండ శ్రీ వాసవి మాత, నిడదవోలు కోట సత్తెమ్మ, ద్రాక్షారామం దాక్షాయిని, పిఠాపురం పురూహూతికా మాత పెద్దాపురం మరిడమ్మ దర్శనానంతరం తిరిగి ఆ డిపోలకు చేరుకుంటాయని తెలిపారు. పై రెండు ప్యాకేజీలకు టికెట్లు కావాల్సినవారు ఏలూరు : 9346767670, 63038 59484, జంగారెడ్డిగూడెం: 91 94929 49350, నూజివీడు :73829 01757 సంప్రదించవచ్చని తెలిపారు.

ఐసిడిఎస్ పిఒగా మాధవి సేవలు

ప్రజాశక్తి - చింతలపూడి

43 ఏళ్లుగా అంగన్వాడీ కార్యకర్త నుంచి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిగా సి.మాధవి ఎన్నో సేవలందించారని అంగన్వాడీ టీచర్ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షులు సరోజిని, సెక్రటరీ మాణిక్యం, సరళ కొనియాడారు. మాధవి ఉద్యోగ విరమణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాధవి స్త్రీ శిశు సంక్షేమ శాఖలో 1982లో అంగన్వాడీ కార్యకర్తగా కృష్ణాజిల్లా తిరువూరులో ప్రస్థానం ప్రారంభించారన్నారు. అంచెలంచెలుగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిగా ఎదిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుణ, కవిత, చెన్నకేశవరి, సత్యవతి, ఈశ్వరి, వెంకమ్మ, పాపారత్నం, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా సురేష్‌బాబు, సంధ్యాప్రవల్లిక

జంగారెడ్డిగూడెం :రోటరీ క్లబ్ ఆవిర్భావం జరిగిన 42 ఏళ్లల్లో జంగారెడ్డిగూడెం 2025-2026 అధ్యక్ష, కార్యదర్శులుగా తొలిసారిగా యువ దంపతులు అధ్యక్షునిగా పెనుమర్తి సురేష్ బాబు, కార్యదర్శిగా పెనుమర్తి సంధ్యాప్రవల్లిక బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నెల 11వ తేదీన స్థానిక శ్రీ మల్లాది సీతా రామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాలులో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నారను. నూతన అధ్యక్షులుగా పెనుమర్తి సురేష్ బాబు, కార్యదర్శిగా సంధ్యా ప్రవల్లికతో పాటు 42వ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరిస్తుందని వ్యవస్థాపక కార్యదర్శి మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కైకలూరు మండలం శృంగవరప్పాడులో కొల్లేరు ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్‌సి కమ్మిలి విఠల్‌రావు, కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కొల్లేరు సమస్య పరిష్కారానికి నోచుకోదని, ఆ విషయంలో జోక్యం చేసుకోవద్దని కొందరు సన్నిహితులు తనను వారించినా, కొల్లేరు ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్న తాను వారి పక్షాన నిలబడినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ప్రతినిధులు కూడా సానుకూలంగానే నివేదిక సమర్పించారని తెలిపారు. అనంతరం కొల్లేరు ప్రాంత ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.

బాధి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా సిఎంఆర్ఎఫ్

సిఎం సహాయనిధి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 33 మందికి రూ.20.51 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ట్రై కార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తాను ఎంపీగా గెలిచిన ఏడాది కాలంలో రూ.3.50 కోట్లు తమ కార్యాలయం ద్వారా బాధితులకు మంజూరు చేయించినట్లు తెలిపారు. సిఎం నిధికి సంబంధించి తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం ద్వారా సేవలు పొందవచ్చని తెలిపారు.

ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ప్రయివేటీకరించొద్దని వినతి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

పెదవేగిలో ఎపి ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రయివేటీకరించొద్దని కోరుతూ కలెక్టర్‌కు దెందులూరు మాజీ ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్యచౌదరి సోమవారం వినతిపత్రం అందించారు. అదేవిగంగా ఏలూరు జిల్లాలో కోకో రైతుల ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ

ప్రజాశక్తి - చింతలపూడి

లింగపాలెం మండలం ధర్మాజీగూడెం ఎంఎల్ఎస్ పాయింట్ గొడౌన్‌ను సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్ సోమవారం తనిఖీ చేశారు. ఎంఎల్ఎస్ పాయింట్‌లో రేషన్ సరుకులు బియ్యం, పంచదార, కందిపప్పు, బెల్లం, రాగి పిండి, స్టాక్ వేరియేషన్‌ను పరిశీలించారు. స్కూల్ పిల్లలకు ఇచ్చే ఎండిఎం రైస్, హాస్టల్ రైస్ త్వరగా పంపించాలని గొడౌన్ ఇన్‌ఛార్జికి ఆదేశాలు జారీ చేశారు. ఆయనతో పాటు చాట్రాయి సివిల్ సప్లై డిటి వెంకటేశ్వరరావు ఉన్నారు.

బాల సదనంలో పిల్లలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు దెందులూరులో జిల్లా మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న బాల సదనంలో, ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో ఉన్న జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రంలో వైద్య సిబ్బంది బాల సదనంలోని 14 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసినట్లు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.నరేంద్రకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారికి వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ గురించి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు.

మోక్షజ్ఞ అక్షిత్ ప్రతిభ

ప్రజాశక్తి - ముసునూరు

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎంట్రన్స్ టెస్ట్‌లో మండలంలోని కాట్రేనిపాడు గ్రామానికి చెందిన దేవరపల్లి మోక్షజ్ఞ అక్షిత్‌కు నాలుగో ర్యాంకు లభించింది. మోక్షజ్ఞ అక్షిత్ విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూలులో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. తొమ్మిదో తరగతి ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన ఎంట్రన్స్‌లో సుమారు 1.70 లక్షల మందికి పైగా హాజరయ్యారు. మోక్షజ్ఞ అక్షిత్ అద్భుత ప్రతిభ చూపి ఆలిండియా నాలుగో ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా మోక్షజ్ఞ అక్షిత్‌ను, అతని తండ్రి దేవరపల్లి సురేష్‌ను మండల ప్రజలు అభినందించారు.

టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా సీతారాం

ప్రజాశక్తి - ముసునూరు

టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా పాకనాటి సీతారాం నియమితులైనట్లు పార్టీ మండలాధ్యక్షులు గద్దె రఘుబాబు తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో నియామకం చేపట్టినట్లు తెలిపారు. సీతారామ్‌కు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

పుస్తకాలు, బ్యాగులు అందజేత

ప్రజాశక్తి - చాట్రాయి

మండలంలోని చనుబండ గ్రామంలోని మండల పరిషత్ మెయిన్ ప్రాథమిక పాఠశాలలో, మండల పరిషత్ కురుమ బజార్ ప్రాథమిక పాఠశాలలో నక్కా రాము, గుడిమళ్ల బ్రహ్మయ్య, బొంతు సతీష్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు యూనిఫాం దుస్తులు, పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ఏకాంబరాచారి, ఉపాధ్యాయులు షేహానాజ్, సిహెచ్.కళావతి, కొండా శోభన్‌బాబు, షేక్ రసూల్, బాల్ద భూషణం, గత్తం అరవింద్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలోని నరసన్నపాలెంలో డ్రెయినేజీ కల్వర్టు నిర్మాణానికి ఎంపిపి రామరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ పనుల కోసం ఆయన రూ.ఆరు లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఈ డ్రెయినేజీ కాలువ నిర్మాణం గ్రామంలో సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు స్థానికుల జీవన ప్రమాణాలను ఉన్నతీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తుమ్మలపల్లి గంగరాజు, ఎంపిటిసి సభ్యులు, కొయ్యలగూడెం పంచాయతీ వార్డు సభ్యుడు రవి, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మళ్లీ పట్టాల వెరిఫికేషన్ సరికాదు

తరుగుమూల ఇళ్ల స్థలాల లబ్ధిదారుల ఆవేదన

దీక్షలో తరుగుమూల ఇళ్లస్థలాల లబ్ధిదారులు

ప్రజాశక్తి - మండవల్లి

20 ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన పట్టాలను ఇప్పుడు మళ్లీ వెరిఫికేషన్ చేయడం ఎంతవరకు సమంజసమని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. మెరక చేసి ఇల్లు నిర్మించుకునేలా చేయాలని కోరుతూ స్థానిక రెవెన్యూ కార్యాలయం తరుగు మూల ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష సోమవారం ఏడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితమే 131 లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని పట్టాలు గృహ నిర్మాణ శాఖకు అప్పగించారన్నారు. అయితే అప్పటినుండి గృహాలు నిర్మించకపోగా మెరక కూడా చేయలేదన్నారు. మెరక చేయాలని, పట్టాలు ఇప్పించాలని 20 ఏళ్లుగా పోరాటం చేస్తుంటే ఎవరూ పట్టించుకోలేదని, మెరక చేయిస్తానని గత ప్రభుత్వంలో నిర్మించుకున్న ఇళ్లను తొలగించారని తెలిపారు. అయితే 20 ఏళ్ల క్రితం ఇచ్చిన పట్టాలను ఇప్పుడు వెరిఫికేషన్ చేసి అర్హులను గుర్తించి పట్టాలు పంపిణీ చేస్తామని అనడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో ఎన్నో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, ఆ సమస్యలను గాలికొదిలేసి పోలీస్ స్టేషన్ నిర్మాణమే ముఖ్యంగా నాయకులు, అధికారులు మాట్లాడడం సరికాదన్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి పేదలకు వెంటనే పట్టాలు పంపిణీచేసి మెరక చేసి ఇల్లు నిర్మించుకునేలా చేయాలని కోరుతున్నారు. లేకుంటే జిల్లా జిల్లాస్థాయి ఉద్యమంగా తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మ, సింహాచలం, సూర్యం, రాజ్యలక్ష్మి, పద్మమ్మ, శోబమ్మ, నాగమణి, వెంకటేశ్వరమ్మ, చింతామణి, దుర్గ, లక్ష్మి, వెంకటమ్మ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నడవలేని నా కుమారుని పట్ల కనికరం చూపండి

ఓ మాతృమూర్తి కన్నీటి వేదన

సదరం సర్టిఫికెట్ మంజూరు కాక అందని ప్రభుత్వ సాయం

కుమారునితో బాధిత మహిళ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ప్రజలకు ఎన్నో చేశామని... వారి సమస్యలు పరిష్కరించామని ప్రభుత్వం, పాలకులు చెబుతున్న తరుణంలో గడిచిన తొమ్మిదేళ్లుగా నడవలేని తన కుమారుడు నిత్యం నరకం చూస్తున్నా ప్రభుత్వం నుంచి సాయం అందలేదంటూ ఓ మాతృమూర్తి కన్నీటి పర్యంతమైంది. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నూజివీడు పట్టణంలోని డాక్టర్ ఎంఆర్.అప్పారావు కాలనీకి చెందిన కూలి పనులు చేసే సారధి రమణ, చిన్నారిల కుమారుడు వరుణ్ పుట్టుకతోనే కాళ్లు చేతులు పనిచేయక నడవలేక అవస్థలు పడుతున్నాడు. ఆకలి అని అడగలేని ఆ చిన్నారి వరుణ్ నోరు పుట్టుకతోనే మూగబోయింది. వరుణ్ అవసరాలు తెలుసుకొని కన్నతల్లి చిన్నారి అన్నీ తానే చూస్తూ నిత్యం సపర్యలు చేస్తూ సర్వం తన కుమారుడే అని భావించి కొడుకు వద్దనే ఉంటుంది. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం తల్లి చిన్నారి విచ్చేసింది. కుమారుడిని భుజానకి ఎత్తుకొని సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. సదరం క్యాంపునకు సంబంధించి దరఖాస్తు చేయగా సర్టిఫికెట్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వరకు ఆధార్ కార్డులో కూడా అనేక అవాంతరాలు ఏర్పడ్డాయన్నారు. ఈ మధ్యనే ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానమైందని, సదరం సర్టిఫికెట్ ఇవ్వగలిగితే ప్రభుత్వం అందించే వికలాంగుల పింఛన్‌గా ఆర్థిక సాయం అందుకోగలుగుతామంది. ఇలాంటి చిన్నారులకు అధికారులు, ప్రభుత్వాలు కదిలి వచ్చి సంక్షేమ పథకాలు అందించడమే నిజమైన పరిపాలనగా గుర్తించాలని పలువురు సామాజికవేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తొమ్మిదేళ్ల చిన్నారి వరుణ్‌కు సదరం సర్టిఫికెట్ ఇప్పించి, పింఛన్ అందించడం ద్వారా ఆ పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేకూర్చాలని పలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

యుపి పాఠశాలగానే కొనసాగించాలి

కోడూరు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ

డివైఇఒ రవీంద్ర భారతికి వినతి


మాట్లాడుతున్న డివైఇఒ

ప్రజాశక్తి -ముదినేపల్లి

మండలంలోని కోడూరు ప్రాథమికోన్నత పాఠశాలను యథాతథంగా యుపి పాఠశాలగా కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ ముక్తకంఠంతో జిల్లా ఉప విద్యాశాఖ అధికారిణి నిమ్మగడ్డ రవీంద్ర భారతికి విన్నవించారు. కోడూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖాధికారి రవీంద్ర భారతి సోమవారం పరిశీలించారు. పాఠశాల పునఃప్రారంభం నుంచి కోడూరు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తమ స్కూలును యుపి పాఠశాలగానే కొనసాగించాలని ఆందోళన చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విషయమై ప్రజాశక్తి దినపత్రికలో పలు కథనాలు ప్రచురితమవ్వడంతో జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించి పాఠశాల పరిస్థితిని పరిశీలించారు. పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. పాఠశాలను పరిశీలించకుండా మండల విద్యాశాఖ, సిఆర్‌పిలు మొదటి తీర్మానాన్ని తిరస్కరించి, రెండో తీర్మానాన్ని పరిగణలోకి తీసుకుని ఒకటి నుంచి ఐదో తరగతి ప్రాథమిక పాఠశాలగా కంప్యూటర్‌లో నమోదు చేశారని, దీనికి తోడు విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంగా, ఎంఇఒ వైఖరి వల్లే మా పాఠశాలను ప్రైమరీ స్కూల్‌గా పరిగణించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మీకేం కావాలో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని డివైఇఒ అన్నారు. దీంతో పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూలు యాజమాన్య కమిటీ కలిపి యుపి పాఠశాలగానే కొనసాగాలని తీర్మానించి డివైఇఒకు ఇచ్చారు. ఈ సందర్భంగా డివైఇఒ రవీంద్ర భారతి మాట్లాడుతూ కోడూరు స్కూల్ యుపి పాఠశాలగా కొనసాగాలని ఒక తీర్మానం, ప్రాథమిక పాఠశాలగా కొనసాగాలని మరో తీర్మానం వచ్చిందన్నారు. కోడూరులోని యుపి పాఠశాల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఇక్కడ విచారణలో సేకరించిన ఆధారాలను ఒక నివేదికగా తయారు చేసి జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

మొక్కుబడిగా మున్సిపల్ సమావేశం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది. స్థానిక బయ్యనేరు వద్ద శివాలయం సమీపంలో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డు వల్ల యాత్రికులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో యార్డును మరో ప్రాంతంలో ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు కోరారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ వలవల తాతాజీ మాట్లాడుతూ దీనిపై తాను గత నాలుగేళ్ల గా పోరాటం చేస్తున్నానని చెప్పారు. ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ త్వరలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ కెవి.రమణ మాట్లాడుతూ అక్కడ నుంచి డంపింగ్ యార్డ్ తరలించే ఆలోచన ఉందని తెలిపారు. సుమారు రూ.2.50 కోట్లతో నాలుగు ఎకరాల భూమి సేకరించి అక్కడ పర్మినెంట్‌గా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం దుర్వాసన రాకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్ల పక్కన సెప్టిక్ వ్యర్థాలు పోస్తే జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. ఏలూరు రోడ్డు అధ్వానంగా ఉండడం వల్ల సాధారణ నిధుల నుంచి రూ.పది లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మొత్తం అజెండా అంశాలు అన్ని ఆమోదం తెలిపారు. కేవలం 45 నిమిషాల్లో సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల రత్నం, కౌన్సిల్ సభ్యులు గీతాకుమారి, ఎల్‌విఆర్.మాధవ, నెట్రూ సుబ్బలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపిడిఒగా మురళీకృష్ణ సేవలు మరువలేనివి

మాట్లాడుతున్న ప్రముఖులు

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి అభివృద్ధికి ఎంపిడిఒ మురళీకృష్ణ చేసిన సేవలు మరువలేనివని ఎంపిపి రాంబాబు, ఎఎంసి మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఎంపిడిఒ మురళీకష్ణను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో ఇఒపిఆర్‌డిగా ఉద్యోగం మొదలు పెట్టారన్నారు. 2017లో ఎంపిడిఒగా ఉద్యోగోన్నతి వచ్చి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేటలో పనిచేసి 2024లో చింతలపూడి మండలానికి వచ్చారని తెలిపారు. జనసేన మండలాధ్యక్షులు చీదరాల మధుబాబు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడిఒగా అభినందనలు, ప్రశంసలు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు ఉద్యోగ విరమణ సత్కారం

ఉంగుటూరు : చేబ్రోలు సింహాద్రి నగర్ మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మారిశెట్టి సత్యనారాయణ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం సోమవారం చేబ్రోలులో నిర్వహించారు. ఈ సభకు సర్పంచి రాందే లక్ష్మిసునీత అధ్యక్షత వహించారు. తాడేపల్లిగూడెం ఉప విద్యాధికారి నిమ్మగడ్డ రవీంద్రభారతి ముఖ్య అతిథిగా విచ్చేసి సత్యనారాయణను సన్మానించారు. ఈతరం ఉపాధ్యాయులకు సత్యనారాయణ మార్గదర్శులని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు శీతాల సత్యనారాయణ, ఉనుముల రాంబాబు, డాకి జోగినాయుడు, శ్రీధర్, కమల్ కుమార్, బొమ్మిడి అప్పారావు, పడాల తాతాజీ, కర్ణం బుజ్జి పాల్గొన్నారు.

టిడిపి మండలాధ్యక్ష పదవికి ఎన్నిక

నిర్ణయించనున్న పార్టీ అధిష్టానం

ప్రజాశక్తి - మండవల్లి

టిడిపి మండవల్లి మండలాధ్యక్ష పదవి ఎన్నిక సోమవారం అనివార్యమైంది. అధ్యక్ష పదవికి ఒకరి కంటే ఎక్కువ మంది పోటీ పడడంతో పార్టీ ఎన్నికల పరిశీలకులు పామర్తి రామ్‌కుమార్ వాణి శివప్రసాద్ కోళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రహస్య ఓటింగ్ నిర్వహించారు. ఇందులో పార్టీ మండలాధ్యక్ష పదవికి వచ్చిన సమాచారాన్ని పొందుపరిచి పార్టీ అధిష్టానానికి చేరవేస్తామన్నారు. పార్టీ అధిష్టానం పూర్తిస్థాయిలో పరిశీలించి మండలాధ్యక్షుని ఎంపిక చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి విట్టల్‌రావు, పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, కో-కన్వీనర్ కొడాలి వినోద్, టిడిపి మండలాధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

దేశ నాయకుల ఫొటోల కోసం పూర్వ విద్యార్థి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ నాయకుల చిత్రపటాలు నిర్మించేందుకు పూర్వ విద్యార్థి శీతాల వినాయకరావు రూ.ఎనిమిది వేలు సోమవారం అందించారు. 1988-89 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థి తోట పోతురాజు నారాయణపురం పాఠశాలకు హెచ్ఎంగా ఇటీవల బదిలీపై వచ్చారు. ఈ క్రమంలో పాఠశాలకు దేశ నాయకుల ఫొటోల కోసం చిన్ననాటి స్నేహితులు, పూర్వ విద్యార్థులను సాయం కోరారు. దీంతో వినాయకరావు ఆర్థిక వితరణ చేయటం అభినందనీయమని ఉపాధ్యాయులు, గ్రామస్తులు కొనియాడారు.

పేరు మార్పు / సవరణ

నేను పోతురాజు రాజబాబు S/o పి.రాఘవులు, నివాసం : డోర్ నెం. 1-107, పంచాయతీ దగ్గర, తిల్లపూడి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా. ప్రస్తుతం నా కుమారుడి పుట్టినతేది సర్టిఫికెట్‌లో పోతురాజు హేమంత్ అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు ఆధార్‌కార్డు ప్రకారం పేరు సవరణ / మార్పు చేయగా **పోతురాజు హేమంత్ ఫణి శ్రీ సాయి** S/o **పోతురాజు రాజబాబు** (POTHURAJU HEMANTH PHANI SRI SAI, S/O POTHURAJU RAJA BABU) గా మార్పు చేయుట జరిగినది. నేటి నుండి నా కుమారుడు పేరును **పోతురాజు హేమంత్ ఫణి శ్రీ సాయి** గా పిలవబడును. పుట్టినతేదీ సర్టిఫికెట్‌లో మార్పు కొరకు

డాక్యుమెంట్స్ పోయినవి

గుడిపూడి ఏసురత్నం తండ్రి: ఏసుపాదం, డోర్ నెంబర్ 5-15/2, యాళ్ళవాని గరువు, పాలకొల్లు రూరల్ పంచాయతీ, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా, ఎ.పి ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా సొంత ఇంటి స్థలం డాక్యుమెంట్స్ ఆర్ఎస్ నెంబర్ 263/5, ఎక్స్టెంట్ ఆఫ్ 0.13 అనగా 629-2-00 చ.గజములు మరియు 2-130 దగ్గరలో అడవిపాలెం గ్రామం, కొంతేరు పంచాయతీ, డాక్యుమెంట్ నెంబర్ 4445/2019, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పాలకొల్లు ద్వారా 31-7-2019 తేదీన సంక్రమించినది. మరియు డాక్యుమెంట్ 4448/2019 తేదీ 31-7-2019. ఈ 2 డాక్యుమెంట్స్ 31-7-2019న పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ లో నమోదైనవి. ఈ 2 డాక్యుమెంట్స్ జెరాక్స్ తీయించుటకు ది05-02-2025న మా ఇంటి నుంచి కొంతేరులో జెరాక్స్ కాపీలు తీయించుటకు సైకిల్ పై వెళుతుండగా దారిలో పడి పోయినవి. ఎంత వెతికిన ఎక్కడ దొరకలేదు.ఎవరికైన దొరికిన పై నా అడ్రస్‌కు అందజేయగలరు.

సెల్ నెం: 70954 61931

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టులో

O.S. No. 5/2022

Between:

1. మెతుకుమల్లి రామతులసీ ...**Plaintiff**

మరియు

2. సిరంగి దానయ్య అండ్ అదర్స్ ...**Defendants**

పై నెంబరు దావాలో 5వ ప్రతివాదికి LRS అయిన D6 సముద్రాల మహేశ్వరి, W/o Late లీలా మహేశ్వరరావు R/o D/N. 8-31/17 R.R పేట, ఏలూరు, ఏలూరు జిల్లా.
D7 సముద్రాల రాజేష్
S/o Late లీలా మహేశ్వరరావు
R/o D/N. 8-31/17 R.R పేట,
ఏలూరు, ఏలూరు జిల్లా.

ప్రతివాదులు అయిన మీరు నోటీసులు అమలు కొరకు పై కోర్టు వారి ఎదుట **ది. 07-07-2025 తేదిన ఉదయం 10:30 ని॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల పై నంబరు దావాలో మీ పరోక్షమున విచారించబడును.

(పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం)

N.Y.V. ప్రసాద్
ఏలూరు **N. రాముడు**
ది. 30-06-2025 అడ్వకేట్స్
ఏలూరు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, వల వల బాబ్జి వీధి, హర్ష మెరిట్‌స్కూల్, భాగ్యలక్ష్మిపేట, డోరు నెం.10-34-3/3రు కాపురస్తులు కోటిపల్లి శ్రీను గారి కుమారుడు కోటిపల్లి సాయి మణికంఠ గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై ఈదిగువ ప్రకటన ఇవ్వబడినది. నాక్లయింట్ పశ్చిమగోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ డోర్ నెం. 10-34-1/1 కాపురస్తులు ముక్కు (లేటు) గనిరాజు గారి కుమారుడు, ముక్కు నాగ వీర వెంకట సత్యనారాయణ గార్కి చెందిన యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి క్రియ అగ్రిమెంటు ద్వారా కొనుగోలు చేసియున్నారు. సదరు ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు మరియు క్లయిములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజుల్లోగా నా క్లయింటుకు గాని, నాకు గాని వ్రాతపూర్వకముగా తెలియపచగలరు. లేనిచో సదరు ఆస్తిపై ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరములు లేవని నిష్పేచీ ఆస్తి అని భావించి నా క్లయింటు సదరు ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. దరిమిలా వచ్చు అభ్యంతరములు గాని, క్లయిములు గాని, నా క్లయింటును బైండు చేయవు మరియు చెల్లవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

పశ్చిమగోదావరిజిల్లా, శ్రీ తాడేపల్లిగూడెం సబ్.డిలో చేరిన తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 19వ వార్డు, భాగ్యలక్ష్మి పేటలోని, తాళ్లముదునూరుపాడు గ్రామమునకు చెందిన రి.స.నెం.1/1ఎ రు, సడోరు నెం.10-34-1/1, నెం. 10-33-3ర్లు గల స్తలము చ.గ.235.83లు స్తలమును అందలి గల ఆర్.సి.సి.బిల్డింగునకు హద్దులు:
తూర్పు : రోడ్డు
దక్షిణం : కామిశెట్టి గోపాలకృష్ణ గారి బిల్డింగు
పడమర : చిటికన రాము గారి ప్రహరిగోడ కొంత, రెడ్డి గారి ప్రహరి గోడ కొంత
ఉత్తరం : అంగరాకుల కుమార్ సత్య శివానంద్ గారి స్తలం
యీ హద్దుల మధ్య గల చ.గ.235.83లు స్థలమున్నూ, అందలి సర్వమున్నూ, అందలి గల ఆర్.సి.సి.బిల్డింగున్నూ, దాని అంటియున్న తలుపులు, కిటికీలు, ద్వారబంధములతో సహా సర్వమున్నూ, అందలి మున్సిపల్ కుళాయితో సహాయున్నూ, అందలి గల కరెంటు సర్వీసులున్నూ, యావత్తు రివాజు యీజిమెంటు హక్కులతో సహాయున్నూ, యిందలి యావత్తు రివాజు దారి మార్గము హక్కులు, యిందలి యావత్తు యీజుమెంటు హక్కులతో సహా సర్వమున్నూ,

ఇట్లు
కొత్త వీర్రాజు,
తాడేపల్లిగూడెం న్యాయవాది
23-06-2025 గొల్లగూడెం సెంటర్

వ్యాధుల కాలం..
అప్రమత్తత అవసరం..
8లో

ప్రజాశక్తి
డాక్టర్స్ డే
ప్రత్యేక అనుబంధం
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు
1 జులై 2025
8 పేజీలు
Advt.feature

వైద్యులకు ఆదర్శం..
బిసి రాయ్

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం, స్వాతంత్ర్య సమరయోధులు, బెంగాల్‌కు చెందిన సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) 1882 జులై 1న పాట్నాలో జన్మించారు. యాధృశ్చికంగా అదే రోజున ఆయన తుదిశ్వాస విడిచారు. వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన బిసి రాయ్‌కు నివాళిగానే భారత ప్రభుత్వం ఆ రోజును జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. 1991 నుండి మనదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. వైద్యునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా రాయ్ తన సర్వస్వాన్నీ సమాజ అభ్యున్నతికి వెచ్చించారు. వైద్య వృత్తిలో ప్రజలకు విశేష సేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శంగా నిలిచారు. వైద్య వృత్తి పట్ల ఆయన నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయితీ అద్వితీయమైనవి. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కోల్‌కతా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962 జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

...పూర్తి కథనం 2వ పేజీలో



ప్రజారోగ్యానికి మెరుగైన ఆరోగ్య వ్యవస్థ అవశ్యం

మన దేశంలో ప్రజారోగ్య విద్యను అందించే విశ్వవిద్యాలయాలు లేవు. కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలలో మాత్రమే 'మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్', 'డాక్టరేట్ ప్రోగ్రాం'లు ఉన్నాయి. అటువంటి చదువులు లేకపోవడం వలన ఆరోగ్య వ్యవస్థలో నిర్వహణ లోపాలను పరిష్కరించడానికి కీలకమైన వత్తిపరమైన ఆరోగ్య సిబ్బంది అభివద్ధి జరగడం లేదు. దీనివలన జననాలు, మరణాలు అసంపూర్ణంగా నమోదవుతున్నాయి. ప్రజారోగ్య పరిస్థితిని సరిగా అంచనా వేయాలంటే పౌర నమోదు వ్యవస్థ, జిల్లాస్థాయి డేటా సేకరణలను బలోపేతం చేయడం చాలా అవసరం. ఆంధ్రప్రదేశ్లో 2013లో 1000 మంది పిల్లలు పుడితే సంవత్సరంలోపు 41 మంది చనిపోయేవారు. 2020 నాటికి ఈసంఖ్య 35కు తగ్గింది. అంతవరకు సంతోషమే. ఇదే శిసుమరణాల రేటు కేరళలో 12, తమిళనాడులో 15గా ఉంది. ఆ రాష్ట్రాలతో పోలిస్తే మన శిశమరణాల రేటు ఎక్కువే. ఈ మరణాల రేటు రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్య వ్యవస్థ ముఖ్యమైన ఆరోగ్య సూచిక. ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెరిగినప్పుడే ఈ శిశు మరణాల రేటు తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్లోని మౌలికసదుపాయాల విషయానికొస్తే 2023 నాటికి 17 వైద్య కళాశాలలు ఉన్నాయి. ఇన్ని కళాశాలలు ఉన్నా ఇందులో తయారవుతున్న డాక్టర్లు దరిదాపుగా 80 శాతం పట్టణాల్లోనే ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్యుల కొరత మాత్రం తీవ్రంగా ఉంది. వైద్య కళాశాలలో 59 శాతం అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అనేక స్పెషాలిటీ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. కొత్త కళాశాలలను స్థాపించడం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య వ్యవస్థను బాగా మెరుగుపరచవచ్చు. ఈ పరిస్థితిని అధిగమించడానికి నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని, ప్రతి నియోజకవర్గానికి ఒక మెడికల్ కళాశాలను నిర్మించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య విద్యలో పబ్లిక్. ప్రైవేట్ .పార్ట్నర్షిప్ (పిపిపి) ని ప్రోత్సహిస్తున్నామని ప్రస్తుత మన కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఈ పిపిపి ఉపయోగలేమేమిటి? దాని అవసరమేమిటి? దీని వల్ల రాబోతున్న సమస్యలు ఏమిటి? అన్నది తెలుసుకోవడం మంచిది. వైద్యాన్ని గ్రామాలకు విస్తరింప చేయడానికి అవసరమైన డాక్టర్ల సంఖ్యను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో గత ప్రభుత్వం 17 కొత్త మెడికల్ కళాశాల నిర్మాణాలకు పూనుకుంది. ఐదు మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు కూడా జరిగాయి. మిగిలిన కళాశాలలో నిర్మాణాలు పూర్తి కాలేదని, అందులో 15 శాతం మాత్రమే పూర్తి చేసిందని, వాటిని పూర్తిచేసి ఉపయోగంలోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర సరిపడా నిధులు లేక రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ ఇబ్బంది పడుతున్నందున ఈ ప్రాజెక్టులను పూర్తిగా నిర్మించి ఆరోగ్య సేవలను అందుబాటులో తేవడానికి ప్రైవేటు సంస్థలను భాగస్వామ్యం చేసి ఆర్థిక భారాన్ని పంచుకోవడానికి ప్రభుత్వం అనుమతిస్తోందని, ప్రభుత్వ నిధుల ద్వారానే కాకుండా ప్రైవేట్ నిధుల ద్వారా కూడా వేగవంతమైన పురోగతిని సాధించవచ్చని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం చెబుతోంది. అలాగే పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం వలన ప్రైవేట్ భాగస్వాముల దగ్గర ఉన్న ఆధునిక సాంకేతికత, నిర్వహణ నైపుణ్యం, నాణ్యమైన అధ్యాపకుల్ని తీసుకురాగలమని కూడా చెబుతోంది. దీనివల్ల వైద్య విద్య, ఆరోగ్య సంరక్షణ సేవల ప్రమాణాలను మెరుగుపరచవచ్చని ప్రభుత్వం విశ్వసిస్తున్నది. ఈ మెరుగుదలను ప్రభుత్వ రంగం మాత్రమే సమర్థవంతంగా పూరించలేదని, పిపిపి విధానం వలన మౌలిక సదుపాయాల కల్పన, వైద్య సేవలు అభివద్ధి సులభమవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఆరోగ్య రంగంలో, విద్యా రంగలో పనిచేసే ప్రజారోగ్య వేదిక, విద్యార్థి సంఘాలు, మేధావులు ఆరోగ్య రంగంలో పిపిపి నమూనాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ వలన ట్యూషన్ ఫీజులు పెరుగుతాయని, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ విధానం వలన వైద్య విద్య అందుబాటులో లేకుండా పోతుందని వీరి అభిప్రాయం. లాభాపేక్షతో ప్రారంభించిన ప్రైవేటు కాలేజీలు విద్యా ప్రమాణాలను, అలాగే ఆరోగ్య సంరక్షణ సేవలపై ఉన్న నిబద్ధతను కోల్పోవచ్చు. బలహీనమైన ప్రభుత్వ పర్యవేక్షణ. ఈ ప్రమాదాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. వైద్య విద్యార్థులకు తగినంత శిక్షణ ఇచ్చే అవకాశం తగ్గుతుంది. పిపిపి విధానంలో ప్రభుత్వానికి నిర్వహణ హక్కు ఉన్నప్పటికీ ప్రైవేట్ సంస్థల ప్రాధాన్యత క్రమంగా పెరిగి ప్రభుత్వ నిర్వహణ క్రమంగా తగ్గిపోతుంది. దీని వల్ల ప్రైవేట్ సంస్థలు ప్రజారోగ్య అవసరాల కంటే లాభాలకే ప్రాధాన్యత ఇవ్వవచ్చు. అలాగే లాభార్జన కోసం ప్రయత్నించడం వలన వైద్యం, వైద్య విద్య కుంటపడడమే కాకుండా ఖరీదైనదిగా కూడా మారుతుంది. మన దేశంలోనే పిపిపి నమూనాను అమలు చేస్తున్న ఇతర రాష్ట్రాలలో జరుగుతున్న పరిణామాలను గమనించినట్లయితే ప్రభుత్వ రియంబర్స్మెంట్లో జరిగే జాప్యం పిపిపి భాగస్వామ్య స్థిరత్వాన్ని ప్రమాదంలో పడేస్తాయి. ప్రైవేట్ భాగస్వామ్యంలో లాభార్జన ముఖ్యంగా ఉంటుంది. ఎక్కడైతే లాభం వస్తుందో అక్కడే కేంద్రీకరణ ఉంటుంది. పట్టణాలపై కేంద్రీకరించి పట్టణ ప్రాంతాల్లో దష్టి సారించి గ్రామీణ ఆరోగ్య సంక్షేమ సంరక్షణ అవసరాన్ని విస్మరిస్తూ విద్య, ఆరోగ్యసేవలలో గ్రామీణ ప్రాధాన్యాన్ని తగ్గిస్తాయి. ఈ నేపథ్యంలో పిపిపి విధానంలో విజయవంతమైన ప్రజారోగ్యం కావాలంటే ప్రభుత్వం బలమైన నిబంధనలను అమలు చేయాలి. అలాగే ఖచ్చితమైన నిజాయితీతో కూడిన పర్యవేక్షణ నిర్వహించాలి. అలాగే వైద్య విద్యారంగంలో ప్రైవేట్ వారు భాగస్వామ్యంగా ఉంటే సేవా దక్పథం పక్కకుపోయి ఎక్కువగా లాభాలపై దష్టి పెడతారు. దీనివల్ల ట్యూషన్ ఫీజులు పెరుగుతాయి. అంతేగాక ఆదాయ వనరులు తక్కువ ఉన్న విద్యార్థులకు వైద్య శిక్షణలో ప్రాప్యత పరిమితం కావచ్చు. వైద్య విద్యలో వైవిద్యాన్ని కోల్పోవచ్చు. అలాగే లాభాలను పెంచుకోవడానికి ప్రైవేటు వైద్య విద్యా సంస్థలు అధ్యాపకులకు జీతాలను తగ్గించుకొని వనరులను పరిమితం చేయడం జరగవచ్చు. ప్రయోగశాలలో గ్రంథాలయాలు లాంటి వాటిని తగ్గించుకోవచ్చు. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిలో మార్పులు చేయవచ్చు. దీనివలన వైద్య విద్యలో నాణ్యత లోపించవచ్చు. అందుకే వైద్యశాలలు మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఆధీనంలోనే ఉండి ప్రజారోగ్య సేవలను మెరుగుపరచాలి.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వైద్యరంగంలో పిపిపి నమూనాది ఒక సమస్యైతే 107, 108 జీవోలది మరో పెద్దసమస్య. గత ప్రభుత్వం ఈ జీవోలను తెచ్చి కొత్తగా వస్తున్న గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఉన్న సీట్లలో సగం సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో గవర్నమెంటే అమ్ముకోవడం మొదలు పెట్టింది. ఈ జీవోల ప్రకారం కొత్తగా వస్తున్న గవర్నమెంట్ మెడికల్ కళాశాలలలోని 35 శాతం సీట్లను ఒక్కో సీటుకు సంవత్సరానికి 12 లక్షల రూపాయలుగా, 15 శాతం సీట్లను ఒక్కో సీటుకు సంవత్సరానికి 20 లక్షల రూపాయలుగా ఫీజులను నిర్ణయించి వసూలు చేయడం గత ప్రభుత్వం మొదలు పట్టింది. ఈ 107 108 జీవోలు వైద్య రంగానికి చాలా ప్రమాదమని, వైద్య విద్యారంగం ప్రైవేటు వారి చేతుల్లోకి పోతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ దెబ్బతింటుందని, తమ ప్రభుత్వం రాగానే ఈ జీవోలను రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రచారం చేసుకున్న ప్రస్తుత కూటమి ప్రభుత్వ రాజకీయ పార్టీలు ఆ జీవోలను రద్దు చేయకపోగా ఎటువంటి సవరణలు కూడా లేకుండా అమలు చేయడం చాలా దారుణం. ఈ జీవోల కారణంగా ఎస్టీ, ఎస్టీ, బీసీల పిల్లలకు వైద్య విద్యను అభ్యసించే అవకాశం సగం తగ్గిపోతుంది. కోట్ల రూపాయలు ఫీజులు కట్టి కాలేజీల్లో చదువుకుని వైద్యుడిగా బయటికి వచ్చిన తరువాత సేవా దక్పథం తగ్గిపోయి వ్యాపార దక్పథం ముందుకు వచ్చి, వైద్య ఖర్చులు పెరిగి వైద్యం పేదవారికి అందని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజలకు వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలి తప్ప ప్రజలే వైద్యం కొనుక్కోవలసిన పరిస్థితి ఉండకూడదు. అందుకే కొత్తగా రాబోతున్న అన్ని మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నడపాలి. 107, 108 జీవులను వెంటనే ఉపసంహరించుకుని ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ పద్ధతిని కొనసాగించాలి. ప్రభుత్వం మరింత బాధ్యత తీసుకోగలిగితే ప్రతి పౌరునికి ఎక్కడైనా, ఎప్పుడైనా అన్ని ఆసుపత్రులలో ఉచితంగా వైద్యాన్ని పొందే విధంగా ఆరోగ్య హక్కు చట్టాన్ని తీసుకురావాలి.

– ప్రజారోగ్య వేదిక

వైద్య వృత్తికి ఆదర్శం బిసి రాయ్

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, బెంగాల్కు చెందిన సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) జూలై 1వ తేదీన జన్మించారు. యాదృశ్ఛికంగా అదే రోజున ఆయన తుదిశ్వాస విడిచారు. వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన బిసి రాయ్కు నివాళిగానే భారత ప్రభుత్వం ఆ రోజును జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. 1991 నుండి మనదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. వైద్యునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా రాయ్ తన సర్వస్వాన్నీ సమాజ అభ్యున్నతికి వెచ్చించారు. వైద్య వృత్తిలో ప్రజలకు విశేష సేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శంగా నిలిచారు. వైద్య వృత్తి పట్ల ఆయన నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయితీ అద్వితీయమైనవి. డాక్టర్ రాయ్ 1882 జులై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కోల్కతా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962 జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

రోగి, వైద్యుని బంధం వాణిజ్య అంశం కాకూడదు

డాక్టర్ రాయ్ను వైద్యులు ఆదర్శంగా తీసుకుని వైద్య వృత్తిని సేవాదృక్పథం, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించటానికి కృషి చేయాలి. నాడు రోగి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రోగాన్ని నయం చేయడంపైనే వైద్యులు దృష్టి సారించేవారు. కానీ నేడు నగదు ఉంటేనే నాడి చూస్తున్నారు. వైద్యం వ్యాపారమైపోయింది. వైద్యుడు–రోగి సంబంధం వాణిజ్య అంశంగా తయారైంది. జీవితంలో ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే అన్నీ వృధానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందుకే మనిషి తన దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు డబ్బులు ఖర్చు చేసేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు పెద్దపీట వేస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీ వైద్య రంగం స్వరూపాన్నే సమూలంగా మార్చేసింది. శరీరంలోని ప్రతి అవయవాన్నీ, ప్రతి భాగాన్ని శోధించి రోగానికి కారణాలేమేమిటో ఖచ్చితంగా కనిపెట్టగలిగే యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల వైద్యుని పాత్ర కూడా వేగంగా మారిపోయింది. స్పెషలైజేషన్స్ బాగా పెరిగిపోయాయి. మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు పెరుగుతున్నాయి. ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యంగా తిరిగి వెళ్లే పరిస్థితులు మెరుగుపడ్డాయి. మరోవైపు కుటుంబ వైద్యులు కనుమరుగవుతున్నారు. రోగికీ, వైద్యునికీ మధ్య అంతరం పెరుగుతోంది. అలాగే వైద్యంలో ఆధునీకరణ ఫలి తాలు, నూతన ఆవి ష్కరణలు సా మాన్యులకు అందడంలేదు. ప్రపంచీకరణ విధానాలు వైద్య రంగాన్ని బాగా దెబ్బ తీశాయి. ప్రభుత్వ వైద్యాన్ని పాలకులే నాశనం చేస్తున్నారు. ఈరంగంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ వేగంగా అమలవుతోంది. వైద్య విద్యాభ్యాసం దగ్గర నుండే ఇది ప్రారంభమవుతోంది. రోగ నివారణా చర్యలకు ప్రభుత్వాలు మంగళం పాడాయి. నివారణ కన్నా చికిత్సకు ప్రాధాన్యతనిస్తున్నాయి. డబ్బున్నవారికీ, డబ్బులొచ్చే జబ్బులకూ వైద్యం అందుబాటులోకి వచ్చింది. డబ్బులేనోళ్లకూ, డబ్బులు రాని జబ్బులకూ వైద్యం దూరమైపోతోంది. అనేక సమస్యలు కూడా వైద్యరంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. వైద్య రంగంలో అభివృద్ధిని రెండు పార్శ్వాలుగా చూడొచ్చు. మంచి చెడూ రెండూ ఉన్నాయి. వాటిపై సమాజంలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కరోనా సమయంలో వైద్యుల వైపు చూసిన ప్రపంచం

ప్రపంచం యావత్తూ వైద్యులవైపు చూస్తోంది. రకరకాలుగా ప్రజల్ని పీడిస్తున్న, కొత్తగా పుట్టుకొస్తున్న వ్యాధుల బారి నుండి తమను రక్షించేది వైద్యులేనని నమ్ముతోంది. సునామిలా ప్రపంచాన్ని చుట్టేసి అతలాకుతలం చేసిన కరోనా బాధితులకు ముందు వరుసలో ఉండి వైద్యసేవలు అందించిన వైద్యులకు శిరస్సు వంచి మోకరిల్లుతోంది. మృత్యు అంచుల్లోకి వెళ్లిన పజలకు తమ చికిత్స ద్వారా పునర్జన్మను ప్రసాదించిన దేవుళ్లుగా కొలుస్తోంది. కరోనా నుండి మానవాళిని రక్షించేందుకు తమ జీవితాలను సైతం ఫణంగా పెట్టిన వారికి చేతులెత్తి మొక్కుతోంది. ఇప్పుడు వచ్చిన సమస్యకు పరిష్కారం చూపేది శాస్త్ర విజ్ఞానం తప్ప మరొకటి కాదని నమ్ముతోంది. కరోనా సమయంలో ప్రపంచం విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వైద్యులు, వైద్యసిబ్బంది సేవలను కొనియాడక తప్పదు. జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వారి సేవలను మననం చేసుకోవడం మన కర్తవ్యం.

అంకితమైన సేవ, ఆరోగ్య సంరక్షణే మా లక్ష్యం

మమత హాస్పటల్ వైద్య బృందం

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

ఒకే చోట అనుభవజ్ఞులైన డాక్టర్లచే మెరుగైన వైద్య సేవలు, అప్ల్యాండ్ ప్రాంతంలోనే తొలిసారిగా నెఫ్రాలజీ (డయాలసిస్) సేవలు అందిస్తున్నామని మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం వారు తెలిపారు. జంగారెడ్డిగూడెం ప్రజలకు ప్రత్యేకంగా అంకితమైన సేవలతో, ఆరోగ్య సంరక్షణలో తమ ఆసుపత్రి కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని తెలిపారు. అధునాతన వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, సాంకేతిక సిబ్బంది ఉన్నారని చెప్పారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో, అనుభవజ్ఞులైన వైద్యుల బృందంతో ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న హాస్పిటల్ ప్రజల విశ్వాసానికి ప్రతిరూపంగా నిలుస్తోందనిన్నారు. తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా ప్రతి నెల రక్తం ఎక్కిస్తున్నామని, మందులు ఇస్తున్నామని చెప్పారు. 24/7 అత్యవసర సేవలు అందించనున్నట్లు తెలిపారు.

మమత హాస్పటల్

ఎన్టిఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ)లో అందుబాటులో ఉన్న ముఖ్య సేవలు..

ఆర్థోపెడిక్స్, పాలీట్రామా
నెఫ్రాలజీ (కిడ్నీ సమస్యలు)
జనరల్ మెడిసిన్
గైనకాలజీ, ఆబ్స్టెట్రిక్స్
పీడియాట్రిక్స్ (చిన్నపిల్లల విభాగం)
లాపరోస్కోపిక్, జనరల్ సర్జరీ
క్రిటికల్ కేర్, అనస్తీషియా, ఐసియు
రేడియాలజీ
యూరాలజీ
24/7 ఎమర్జెన్సీ సేవలు
ఫిజియోథెరపీ

డాక్టర్ల బృందం..

డాక్టర్ దుట్ట శ్రావణ్చందర్, ఆర్థోపెడిక్ సర్జన్
డాక్టర్ జల్లి మల్హోత్ర, జనరల్ మెడిసిన్, డయాబెటాలజిస్ట్
డాక్టర్ డి.జ్యోత్స్నారాణి, గైనకాలజిస్ట్
డాక్టర్ పి.రవీంద్ర, పీడియాట్రిషియన్
డాక్టర్ జె.లోకేష్కుమార్, యూరాలజీ, లాప్రోస్కోపిక్ సర్జన్
డాక్టర్ బెల్లంకొండ రాజశేఖర్, నెఫ్రాలజిస్ట్
డాక్టర్ వేగిరాజు శ్రావణి, రేడియాలజిస్ట్
డాక్టర్ జె.రమంజీనాయక్, అనస్తీసియా, క్రిటికల్ కేర్
డాక్టర్ శివప్రసాద్, ఆర్థోపెడిక్ సర్జన్
డాక్టర్ సంతోష్కుమార్, ఆర్థోపెడిక్ సర్జన్
డాక్టర్ ఎంఎన్ఎస్వి.మురళీకృష్ణ, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్

గుండెపోటును నివారించొచ్చు

సత్యజోని హాస్పటల్ డాక్టర్ జి.నవీన్‌కుమార్

ప్రజాశక్తి - ఏలూరు

గుండెపోటు అనేది ఒక ప్రాణాంతకమైన సమస్య. సత్వరం చికిత్స అందకపోతే ఆకస్మిక మరణాలకు కారణమవుతుంది. స్టెంటు, బైపాస్ ఆపరేషన్ వంటి అధునాతన చికిత్సలు ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతున్నప్పటికి కూడా పరిస్థితి విషమించి ప్రాణాపాయ స్థితి సంభవించవచ్చు. గుండెపోటు వచ్చాక నిర్ధారించడం, చికిత్స చేయడం కన్నా జబ్బును తొలిదశలోనే గుర్తించడం వల్ల ఆకస్మిక మరణాలను నివారించవచ్చు.

గుండె కూడా కండరాలతో నిర్మితమైన ఒక అవయవం. గుండె పనిచేయడానికి 'కరొనరి ఆర్టరి' అనే ప్రత్యేక రక్త నాళాల ద్వారా రక్త ప్రసరణ జరగాలి. ఈ రక్తనాళాల్లో కొవ్వు పేరుకుని పూడికలు ఏర్పడితే రక్తనాళాల లోపలి మార్గం సన్నబడుతుంది. దీనివల్ల గుండెకు రక్తప్రసరణ తగ్గి పూడిక మరీ తీవ్రమైనప్పుడు లేదా పూడిక హఠాత్తుగా చిట్లి గుండె రక్తనాళాల్లో (కరొనరి ఆర్టరి) రక్త సరఫరా నిలిచిపోయి రక్తం గడ్డకట్టడం మూలానా గుండెకు రక్త ప్రసరణ ఆగిపోతుంది. ఇది గుండెపోటుకు దారి తీస్తుంది. చాలావరకు దీని సమస్య తీవ్రమైన తర్వాతే గుర్తిస్తూ ఉంటారు. సమస్య తీవ్రమైనప్పుడు అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ సమర్థవంతంగా పనిచేయకపోవచ్చు. అధునా చికిత్సలు అందుబాటులో లేని ప్రాంతాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసించేవారికి సకాలంలో వైద్యం అందకపోవచ్చు. ఇటువంటి పరిస్థితులు సంభవించకుండా గుండె జబ్బులను ప్రాథమిక స్థాయిలోనే నివారించుకోగలిగితే ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకోవడం సాధ్యపడుతుంది.

గుండె జబ్బు ముప్పు కారణాలను నివారించుకోవడం

1. ప్రైమార్డియల్ ప్రివెన్షన్ :- గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడడం అనేది 40 లేదా 50 సంవత్సరాల వయస్సు దాటిన వారికే మొదలవుతుందని చాలామంది అపోహ పడుతూ ఉంటారు. కాని దీనికి బాల్యంలోనే బీజం పడవచ్చు. ప్రస్తుత కాల పిల్లల జీవన విధానం మారిపోవడంతో ఊబకాయం అధికమవుతుంది. వీరికి పెద్దయ్యాక గుండె జబ్బు వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. చిన్నప్పటి నుంచే పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి వ్యాయామాన్ని ప్రోత్సహించాలి. పోషకాలు లభించని జంక్ ఫుడ్ ఎక్కువగా తినకుండా చూసుకోవాలి. గుండె జబ్బు ప్రమాద కారకాలైన అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, ఊబకాయం, పొగతాగే అలవాటు, మానసిక ఒత్తిడి వీటిని నివారించుకోవడానికి ఎక్కువ శ్రద్ధ వహించాలి. దీని కోసం జీవనశైలిలో మార్పు, ఆహారాల్లో మార్పు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, షుగర్ వ్యాధి నియంత్రణ, కచ్చితమైన మందులు, క్రమం తప్పని వ్యాయామం వంటి నియమాలు కచ్చితంగా పాటించాలి.

2.ప్రైమరీ ప్రివెన్షన్ : - గుండెజబ్బు ముప్పు కారణాలు ఉన్నప్పటికీ రక్త నాళాల్లో పూడికలు ఏర్పడకుండా చూసుకోవడం, గుండెజబ్బు ముప్పు కారకాలైన అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, మధుమేహం, ఊబకాయం, స్థూలకాయం, కుటుంబసభ్యుల్లో గుండెపోటు ఉన్నవారికి టిఎమ్‌టి స్ట్రెస్ థాలియమ్ పరీక్ష, సిటి క్యాల్షియం స్కోర్ వంటి పరీక్షల ద్వారా రక్తనాళాల్లో పూడికలను ముందుగానే ప్రాథమిక దశలో గురించవచ్చు.

3. సెకండరీ ప్రివెన్షన్ : - కచ్చితమైన మందులు, కచ్చితమైన ఆహార నియమాలు, సరైన జీవనశైలి వల్ల, కచ్చితమైన వ్యాధి నిర్ధారణ పరీక్షల వల్ల గుండె రక్తనాళాల్లో పూడికలు ముందుగా గుర్తించి సరైన మందులు వాడడం ద్వారా గుండెపోటుకు దారి తీయకుండా నివారించుకోవచ్చు.

ఎ) గుండె ఆరోగ్యం కోసం హాని చేసే ఐదు తెలుపుల వాడకం తగ్గించాలి. లేదా మానేయాలి.

- ★ చిక్కటిపాలు
- ★ పంచదార
- ★ ఉప్పు
- ★ వెన్న
- ★ కొబ్బరి

బి) పొగ తాగరాదు

సి) మత్తు పానీయాలు తాగరాదు

డి)అధిక బరువు, స్థూలకాయం తగ్గించుకోవాలి

ఇ) కచ్చితంగా వ్యాయామం చేయాలి

ఎఫ్) సమతుల్య ఆహారం తీసుకోవాలి

గుండెకు హాని చేసే ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ (చెడు కొలెస్ట్రాల్) పెరగకుండా ఉండాలంటే వీటికి దూరంగా ఉండాలి.

నూనెలో వేయించిన పదార్థాలు, కాఫీ, టీ, చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లు, ఆల్కహాల్, నెయ్యి, ఫాస్ట్‌ఫుడ్స్, పేస్ట్రీ, ఖీమా, రొయ్యలు, గుడ్డుపచ్చసొన, పిండి పదార్థాలు, అధికంగా ఉండే దుంపలు, సేమ్య, సగ్గుబియ్యం, మైదా తదితర ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.

గుండెకు పొగాకు పెద్ద శత్రువు. సిగరెట్లు, బీడిలు, చుట్టలు కాల్చకూడదు. అలవాటు ఉంటే మానేయాలి.

గుండెకు మేలు చేసే ఆహార పదార్థాలు (మంచి కొలెస్ట్రాల్ హెడిఎల్ పెరిగేందుకు)

బీట్స్, సోయా, వెల్లుల్లి, తెల్లచేప, నానబెట్టిన బాదం, అక్రూట్, మెంతులు, ముడిధాన్యాలు, రోజు తినే ఆహారంలో తప్పనిసరిగా ఉండేటట్లు చూసుకోవాలి.

తండ్రి కోరిక.. తనయుడు డాక్టర్

కాళ్ల పిహెచ్‌సి డాక్టర్ సరాబు సునీల్



ఉత్తమ వైద్యాధికారి అవార్డు అందుకుంటున్న డాక్టర్ సునీల్

ప్రజాశక్తి - కాళ్ల

తనయుడిని డాక్టర్ చేయాలన్నదే ఆ తండ్రి కోరిక. అయితే తన తండ్రి కోరిక నెరవేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ఆయన. ఇటు తండ్రి కోరిక, అటు తన లక్ష్యం మేరకు పట్టుదలతో అహర్నిశలూ శ్రమించారు. అచిర కాలంలో వైద్యుడై ప్రజలకు సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మరెవరో కాదు డాక్టర్ సరాబు సునీల్. ఆయన ప్రజలకు చేసిన ఉత్తమ సేవలకు గాను ఉత్తమ వైద్యాధికారి అవార్డు అందుకుని నేటి వైద్యులకు స్ఫూర్తిగా నిలిచారు.

పెదఅమిరం గ్రామంలో సరాబు చిరకాల చిరంజీవి, పద్మారాణి దంపతులకు 1995 డిసెంబర్ 18న ఎస్.సునీల్ జన్మించారు. ఆయన భీమవరంలో విశ్వకవి స్కూల్లో ఎల్‌కెజి నుంచి పదో తరగతి వరకూ చదివారు. విజయవాడలో శ్రీ గాయత్రీ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేశారు. గుంటూరు మెడికల్ కాలేజీలో మెడిసిన్ పూర్తి చేశారు.

ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ సిస్టమ్

ఉద్యోగ జీవితం..

కాళ్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 2023లో తొలిసారి వైద్యుడిగా సునీల్ నియమితులయ్యారు. ఆయన సాధారణ వైద్యునిగా జీవితాన్ని ప్రారంభించారు.

కుటుంబ నేపథ్యం..

పెదఅమిరం గ్రామానికి చెందిన సరాబు సుబ్బారావు (సునీల్ తాతయ్య) గ్రామ సర్పంచిగా సేవలందించారు. తండ్రి సరాబు చిరకాల చిరంజీవి ఆక్వా వ్యాపారవేత్తగా రాణించారు. 2015లో గుండె పోటుతో ఆయన మృతి చెందారు. 2021లో తల్లి సరాబు పద్మారాణి పెదఅమిరం ఎంపిటిసిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత 2022లో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. సునీల్ సోదరుడు సరాబు ముకేశ్ ఆక్వారైతుగా రాణి స్తున్నారు. సునీల్ వైద్యునిగా ఉద్యోగం పొంది వైద్య సేవలందిస్తున్నారు.

సమాజ సేవ..

డాక్టర్ సరాబు సునీల్, సరాబు ముకేశ్ పెదఅమిరంలో స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు ఏటా విద్యా సామగ్రి అందజేస్తున్నారు. తండ్రి చిరంజీవి జ్ఞాపకార్థం ముఖద్వారం గేటు, ఆర్చి ఏర్పాటు చేశారు. బెంచీలు అందజేశారు. జక్కరం, పెదఅమిరం స్పెషల్ పాఠశాలల్లో మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టారు. గర్భిణులకు 50 మందికి భోజనం అందజేశారు.

కాళ్ల పిహెచ్‌సిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వైద్యాధికారిగా చేరిన రెండేళ్లల్లో ఉత్తమ వైద్య సేవలందించినందుకు గాను డాక్టర్ సునీల్ కలెక్టర్ నాగరాణి, జిల్లా వైద్య శాఖాధికారి బి.భానునాయక్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యాధికారి అవార్డును అందుకున్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు దాతల సహకారం తీసుకున్నారు. దీంతో ఆస్పత్రిలో రెండు బెడ్లు, వాటర్ ఫీల్డర్, ఆరు ఫ్యాన్లతో పాటు రెండు బెంచీలు ఏర్పాటు చేశారు. సునీల్ సోదరుడు సరాబు ముకేష్ తండ్రి చిరంజీవి పేర, కాళ్లకూరు గ్రామానికి చెందిన వీరమల్లు సురేష్ తన తల్లిదండ్రుల పేర, వనపర్తి మణిపుమార్ తన తండ్రి పేర, దొడ్డనపూడి గ్రామానికి చెందిన కొల్లి లక్ష్మణస్వామి తన తండ్రి పేర సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రి భవనం పైకప్పు శిథిలావస్థకు చేరి వర్షాకాలంలో నీరు లీక్ అవుతోంది. కాళ్ల, కాళ్లకూరు గ్రామాలకు చెందిన కొంతమంది దాతల సహకారంతో మరమ్మతులు చేశారు.

తండ్రి కోరిక నెరవేర్చాను..

సరాబు సునీల్, పిహెచ్‌సి డాక్టర్, కాళ్ల

నాన్న కోరిక మేరకు డాక్టర్‌గా సేవలందిస్తున్నాను. నా విజయాన్ని చూడటానికి నాన్న లేకపోవడం బాధగా ఉంది. వైద్య వృత్తిలో ఉన్నందుకు గర్వంగా ఉంది. నాన్న మాటలే నాకు ప్రేరణ. మరి కొంతమంది దాతలు ముందుకొస్తే పిహెచ్‌సిని అభివృద్ధి చేస్తూ మరిన్ని సేవలు ప్రజలకు అందిస్తాను.

అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్యం

విజయ్‌కృష్ణ హాస్పటల్ వైద్యులు మనోజ్‌కుమార్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

వైద్యంలో ప్రతి క్షణం విలువైనదేనని, ప్రత్యేకించి అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యం ఉన్న వైద్య బృందం అవసరమని, ఇలాంటి క్షణాల్లో విజయ్‌కృష్ణ హాస్పిటల్‌లోని క్రిటికల్ కేర్ యూనిట్ (ఐసియు) ఓ ఆశాకిరణంలా నిలుస్తోందని ఆ ఆసుపత్రి వైద్యులు మనోజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఇటీవల జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామానికి చెందిన సుబ్బారావు అనే రోగి ప్రాణాలను నిలబెట్టామని చెప్పారు. సుబ్బారావుని తీసుకొచ్చిన పరిస్థితి చూసి ఆయన బంధువులు కూడా సుబ్బారావు ప్రాణాలపై ఆశలు వదులుకున్నారని, కాని తాము ప్రాణాలు కాపాడామని తెలిపారు. దీంతో సుబ్బారావు బంధువులు కృతజ్ఞతలు తెలపారని వివరించారు. ఇలా అతి తక్కువ సమయంలోనే ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టిన ఘనత తమ ఆసుపత్రికే దక్కుతుందన్నారు. విజయవాడ, రాజమండ్రి వంటి దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా తమ ఆసుపత్రిలో వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్ విభాగంలో అత్యాధునిక పరికరాలతో వైద్యం అందించనున్నట్లు చెప్పారు.

క్రిటికల్ కేర్ విభాగ విశిష్టతలు..

- ★24 గంటలూ నిపుణుల పర్యవేక్షణ
- ★ఐసియు, ఆక్సిజన్, వెంటిలేటర్ సదుపాయాలు
- ★అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది
- ★ప్రతి పేషెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ
- ★అత్యాధునిక మానిటరింగ్ పరికరాలు

ఆధునిక విధానంలో దంతాల అమరిక

స్టార్ డెంటల్ హాస్పటల్ డాక్టర్ శ్రీహర్ష

ప్రశ్న : ఇంప్లాంట్స్ ట్రీట్‌మెంట్ అంటే ఏమిటి?

డాక్టర్ : డెంటల్ ఇంప్లాట్స్ అంటే ఆధునిక విధానంలో పళ్లు అమర్చడం. వాడుక భాషలో చెప్పాలంటే స్ర్కూ పద్ధతిలో పళ్లు కట్టుట. పళ్లు పూర్తిగా ఊడిపోయినా, ఒకటి లేదా రెండు పళ్లు లేకపోయినా ఫిక్స్‌డ్‌గా పళ్లు కట్టుకునే ప్రక్రియనే డెంటల్ ఇంప్లాంట్స్ అంటారు.

ప్రశ్న : ఇంప్లాంట్స్ ట్రీట్‌మెంట్ ఏ వయస్సువారు చేయించుకోవచ్చు?

డాక్టర్ : వయస్సుతో సంబంధం లేకుండా ఎవరైనా చేయించుకోవచ్చు. కాని పేషెంట్ ఎముక గట్టిదనాన్ని బట్టి వేయాల్సి వస్తుంది. ఎముక ఎత్తు, వెడల్పు, డెన్సిటీని బట్టి అనువైన వారు చేయించుకోవచ్చు. పేషెంట్ మెడికల్ కండిషన్స్‌ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయించుకోవాలి.

ప్రశ్న : డయాబెటిక్ పేషెంట్స్‌లో ఇంప్లాంట్స్ వేయవచ్చా?

డాక్టర్ : వారి బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ రేంజ్‌లో ఉంటే వేసుకోవచ్చు.

ప్రశ్న : ఇంప్లాంట్స్ ఎంతకాలం ఉంటాయి?

డాక్టర్ : మనం ఎముకలో ఇంప్లాంట్ వేసిన తర్వాత దాని చుట్టూ ఎముక ఏర్పడడం మొదలవుతుంది. ఇది జరగడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఇంప్లాంట్ అనేది ఎముకలో పూర్తిగా అమరిన తర్వాత ఎముక గట్టిదనం ఉన్నంతవరకు అది ఎముకలోనే నిలిచిపోతుంది.

ప్రశ్న : ఇంప్లాంట్స్ పద్ధతిలో పళ్లు కట్టించుకోవడం ఎంత సమయం పడుతుంది?

డాక్టర్ : ఇంప్లాంట్స్‌లో రకరకాల పద్ధతులు ఉన్నాయి. పన్ను తీసిన వెంటనే ఆ స్థానంలో ఇంప్లాంట్ ఇంప్లాంట్ అమర్చి తర్వాత పైన పన్ను కట్టుకోవడం, పన్ను తొలగించిన త్వరాత ఎముక పూర్తిగా ఎదిగిన తర్వా ఇంప్లాంట్ వేసుకోవడం, లేదా ఇమీడియల్ లోడింగ్ ఇంప్లాంట్స్ పద్ధతి ద్వారా రెండు నుంచి ఐదు నెలల వ్యవధిలో చేసుకోవచ్చు.

ప్రశ్న : ఇంప్లాంట్స్‌లో రకాలు ఉంటాయా?

డాక్టర్ : పలు రకాలు ఉంటాయి. సాధారణంగా వాడేవి సింగిల్ ఇంప్లాంట్స్. అన్ని పళ్లు లేనివారిలో నాలుగు ఇంప్లాంట్స్ సహాయంతో ఫిక్స్‌డ్‌గా పళ్లు కట్టడం. ఎముక తక్కువగా ఉన్నవారిలో బేసల్ ఇంప్లాంట్స్. ఇంకా టెరిగాయిడ్ లేదా జెగోమేటిక్ ఇంప్లాంట్స్ రకాలు ఉంటాయి.

ప్రజాశక్తి - ఏలూరు

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...,
సత్యజోని హాస్పటల్స్
డా॥ ముల్పురు నాగేశ్వరరావు గారి బిల్డింగ్, వెంకటేశ్వరస్వామి గుడి వీధి, ఆర్.ఆర్.పేట, ఏలూరు - 2
గుండెజబ్బుల నివారణ, నిర్ధారణ మరియు చికిత్సాకేంద్రం
డా॥ జి. నవీన్ కుమార్
M.B.B.S., Dip Clinical Cardiology, Dip. Diabetology
Regd. No. : 70728
బిపి, షుగర్, ఛాతిలో నొప్పి, ఛాతిలో మంట, ఆయాసం, గుండె దడ ప్రత్యేకముగా చూడబడును. అన్నిరకముల జ్వరములు చూడబడును.
ఇ.సి.జి.
2 డి - ఎకో
టి.యమ్.టి
సౌకర్యం కలదు.
Prevention is Simpler, Easier & Cheaper Than Cure
స్టెంట్ (PCI)/ బై పాస్ సర్జరీ, కవాటం మార్పిడి/ కవాటం రిపేర్ తర్వాత ఫాలో అప్ కేసులు చూడబడును.
Contact : 9393559133, 6301669323

రాజా హాస్పటల్స్
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
అత్యవసర కేసులు అన్ని వేళలా చూడబడును
డా॥ రాజేష్ రెడ్డి ముప్పన
MBBS MS (General Surgery) KGH, VIZAG
FAIS, FIAGES, MBA (Hospital Administration)
General & Laparoscopy Surgeon
జనరల్ మరియు లాపరోస్కోపిక్ సర్జన్
Reg. No. APMC : 59473
24/7
డా॥ సుష్మ ముప్పన
MBBS F.Diabetology
జనరల్ మరియు షుగర్ వైద్య నిపుణులు
గైనకాలజిస్ట్
Reg. No. APMC : 93792
ధారావారి వీధి, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, సెల్ : 9032607176

ప్రాధమిక ఆరోగ్యకేంద్రం
యండగండి, ఉండి మండలం, ప॥గో॥జిల్లా
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ఉండి మండలంలోని ప్రజలకు, రేయింబవళ్ళు ఆదర్శంగా సేవలు అందిస్తున్న యండగండి పిహెచ్‌సి వైద్యులు, వైద్య సిబ్బందికి అభినందనలతో... డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ I.C. కీర్తన
వైద్యాధికారిణి, యండగండి
డా॥ బెన్నీ శామ్యూల్
వైద్యాధికారి, యండగండి

వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలతో

అమరావతి అభివృద్ధే నా ఆకాంక్ష

అంబుల వైష్ణవి

ప్రజాశక్తి - ముదినేపల్లి

రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలనేది తన ఆకాంక్ష అని అమరావతి బ్రాండ్ అంబాసిడర్, వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి అన్నారు. ఆమె ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. రాష్ట్రంలోని వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి అభివృద్ధి ఎపి పురోగతికి కీలకమని నమ్ముతున్నానన్నారు. ఇటు సామాజిక సేవ, అటు అమరావతి అభివృద్ధి పట్ల అంకితభావంతో పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర రాజధానికి రెండోసారి బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగుతుండటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి నిర్మాణానికి రూ.50 లక్షలు విరాళంగా ఇచ్చానన్నారు. అమరావతి దార్శనికత తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తాను చేయగలిగినదంతా విరాళంగా ఇచ్చానన్నారు. తన పొదుపు, తన తండ్రి సంపాదన అంతా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం విరాళంగా ఇస్తున్నానని తెలిపారు. తమ కుటుంబం ముదినేపల్లి మండలంలో సామాజిక సేవా కార్యకలాపాల్లో నిమగ్నమై ఉందన్నారు. భవిష్యత్తులో డాక్టర్‌గా ఈ నిబద్ధతను తాను విస్తరించాలనుకుంటున్నానని వైష్ణవి తెలిపారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమరావతి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయని, రాష్ట్రాభివృద్ధికి వైద్యులు కూడా తమ వంతు సహకారం అందిస్తే అమరావతి రాజధాని శరవేగంగా పూర్తవుతుందన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
M.N.M. ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ
జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
K. గణేష్‌కుమార్
D. వెంకటలక్ష్మి
N. శ్రీను
K. ప్రమీలా

జ్వరమొస్తే అశ్రద్ధ చేయొద్దు

డాక్టర్ షేక్ మహ్మద్ అబ్రర్ ఉస్మాన్, గురజ పిహెచ్‌సి

ప్రజాశక్తి - ముదినేపల్లి

ప్రస్తుత వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధుల నుంచి ముప్పు పొంచి ఉందని, ప్రతిఒక్కరూ శుభ్రతా చర్యలు పాటించాలని గురజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ మహమ్మద్ అబ్రర్ ఉస్మాన్ సూచించారు. దోమలు వ్యాపించి జ్వరాలు వచ్చే వీలున్నందువల్ల ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమీపంలోని ప్రాథమిక, ఆరోగ్యఉప కేంద్రాలను సంప్రదించాలన్నారు. జలుబు, దగ్గు లాంటి సమస్యలు తలెత్తినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని చెప్పారు. గురజ పిహెచ్‌సిలో అందుతున్న సేవలు, ప్రస్తుతం కాలానుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు.

ప్రశ్న: వైద్యశాలలో ప్రతి రోజూ ఓపీ ఎంత?

వైద్యులు: వైద్యశాలలో ఓపీ సంఖ్య 80కుపైగా నమోదవుతోంది.

ప్రశ్న: పిహెచ్‌సిలో మందుల కొరత ఉందా?

వైద్యులు: పిహెచ్‌సిలో మందుల కొరత లేదు. సబ్ సెంటర్ల పరిధిలోకి సరిపడా మందులు కూడా ఉన్నాయి.

ప్రశ్న: జ్వర లక్షణాలు కనిపిస్తే ఏం చేయాలి?

వైద్యులు: ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వచ్చాయి. జ్వరాలు వస్తే ఎవరూ అశ్రద్ధ చేయొద్దు. రెండు రోజులకు మించి ఉంటే వెంటనే దగ్గరలోని వైద్యశాలకు వెళ్లి చూపించుకోవాలి. ఆరోగ్య ఉపకేంద్రాలు, పిహెచ్‌సిల్లో ఉచితంగా మందులు ఇస్తారు.

ప్రశ్న: ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత ఉందా? 24 గంటలు పని చేస్తున్నాయా?

వైద్యులు: గురజ పరిధిలో సిబ్బంది కొరత లేదు. పిహెచ్‌సిలు 24 గంటలూ పని చేస్తున్నాయి. స్టాఫ్ నర్స్, హెల్త్ ఫార్మాసిస్టులు అందుబాటులో ఉంటారు.

ప్రశ్న: ఈ సీజన్‌లో పాముల సంచరిస్తుంటాయి, వాటి పరిస్థితిపై మీ అభిప్రాయం?

వైద్యులు: ఈ సీజన్‌లో పొలాల్లో పాముల సంచారం ఉంటుంది. వ్యవసాయ పనులు చేసే రైతులకు స్కిన్ ఎలర్జీ ఎక్కువగా వస్తుంది. పాము కుట్టినట్లు అనిపిస్తే పిహెచ్‌సిలో సంప్రదించాలి. రైతులు, కూలీలు జాగ్రత్తలు పాటించాలి.

ప్రశ్న: ప్రస్తుత సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?

వైద్యులు: ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలి. మురుగునీటి నిల్వలు, అపరిశుభ్రత ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెందుతాయి. రాత్రి సమయంలో దోమతెరలను వినియోగించాలి. అతిచల్లని నీటిని తాగకూడదు. శీతల పానీయాలు, ఐస్ క్రీములకు దూరంగా ఉండాలి. వేడి ఆహారం తీసుకోవాలి. ఆహారాన్ని ఫ్రిజ్‌లో దాచి తర్వాత రోజు తినకూడదు. శుద్ధి చేసిన నీటినే తాగాలి. ముందు జాగ్రత్తగా జ్వరాలను అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మురుగునీరు, నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా ఏబేట్ ద్రావణాన్ని పిచికారీ చేయిస్తున్నాం. ఫాగింగ్ ద్వారా దోమలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాం.

మూర్ఛరోగం - ప్రథమ చికిత్స

మూర్ఛరోగం అనేది నరాలకు సంబంధించిన వ్యాధి. కానీ మానసిక వ్యాధి కాదు. అన్ని వయస్సులలో ఉన్న జనాభాలో ఒకశాతం ప్రజలకు మూర్ఛరోగం రావొచ్చు. కొన్ని సందర్భాల్లో న్యూరోసిసిస్టసర్కోసిస్, బ్రెయిన్ స్ట్రోక్, తలకి గాయం, సెరిబ్రల్ పాల్సీ, వీటిని నిరోధించడం ద్వారా మూర్ఛను నిరోధించొచ్చు. కొందరికి ఇది జన్యు పరంగా కూడా వచ్చే అవకాశం ఉంది. మూర్ఛ రోగం అనేది చికిత్స చేయదగ్గ నరాలకు సంబందించింది. ఇది అంటురోగం కాదు. రోగి తన మూర్ఛ రోగపు రకం గురించి వైద్యులను సంప్రదిస్తే చికిత్స సులువుగా ఉంటుంది.

మూర్ఛకు ప్రథమ చికిత్స...

- ప్రశాంతంగా ఉండటం. రోగిని బంధించినట్లు చేయొద్దు.
- పదునుగా ఉన్న వస్తువులను రోగికి దూరంగా ఉంచాలి.
- మెడలో టై ఉంటే వదులు చేసి, కళ్లజోడును తీసేయాలి.
- నోట్లో ఏది పెట్టకూడదు. చేతిలో తాళాలు కూడా పెట్టకూడదు.
- ఫిట్స్ ఆగిన తరువాత రోగిని మెల్లగా ప్రక్కకు దొర్లించాలి.
- పూర్తిగా స్పృహ వచ్చేవరకు నోటి ద్వారా ఏదీ ఇవ్వకూడదు.

ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్స్ అందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
--- భవిష్యత్తు మీరు ఈ రోజు చేసేపని పై ఆధారపడి ఉంటుంది ---
గాయత్రి ఒకేషనల్ జూనియర్ కాలేజి
అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డి గూడెం
అగ్రికల్చర్ CP&M
మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ MLT
నర్సింగ్ MPHW(F)
2025-26 అడ్మిషన్లు జరుగుచున్నవి
ఉచిత హాస్టల్ వసతి కలదు
కంప్యూటర్ సైన్స్ CSE
PT ఫిజియోథెరపి
ఆక్వాకల్చర్ FISHERIES
CET సర్వేయర్
LM&D వెటర్నరీ
R. లూదిరాజు
కరస్పాండెంట్
సంప్రదించండి
99487 54477 94929 54477

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
కలవపూడి, కాళ్ళ మండలం, ప॥గో॥ జిల్లా
కాళ్ళ మండలంలోని ప్రజలకు, రేయింబవళ్ళు ఆదర్శంగా సేవలు అందిస్తున్న కలవపూడి పిహెచ్‌సి వైద్యులు, వైద్య సిబ్బందికి అభినందనలతో... డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ సునీత
వైద్యాధికారిణి, కలవపూడి
డా॥ భావన
వైద్యాధికారిణి, కలవపూడి
మరియు ఆసుపత్రి, స్టాఫ్, ఇతర సిబ్బంది, ఉద్యోగులు

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు
లక్కవరం మరియు తాడువాయి, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా
Dr. M. Sowjanya - Medical officer - PHC Lakkavaram
Dr. A. Ashok Kumar - Medical officer - PHC Thaduvai
Dr. K. Uday Kumar - Medical officer - PHC Lakkavaram
Dr. M. Manogna - Medical officer - PHC Thaduvai

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
గురజ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా
అందరమూ ఆరోగ్యముగా, ధర్మంగా ఉండాలని కోరుకుంటూ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ షేక్ మహమ్మద్ అబ్రర్ ఉస్మాన్ M.B.B.S.,
వైద్యాధికారి, గురజ పి.హెచ్.సి
మరియు సిబ్బంది

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తున్న వైద్యులందరికీ ఇవే డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ CH.P. శ్రీనివాస్ M.B.B.S
వైద్యాధికారి
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
కుక్కునూరు మండలం, ఏలూరు జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే ఉచిత వైద్య సదుపాయాలు వినియోగించుకోండి కాన్పులు చేయించుకోండి. ప్రభుత్వ పారితోషికాన్ని పొందండి.
డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ముదినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా
డా॥ వి. శాంతిశ్రీ M.B.B.S., వైద్యాధికారిణి, ముదినేపల్లి పి.హెచ్.సి
డా॥ ఎన్. శ్వేత M.B.B.S., వైద్యాధికారిణి, ముదినేపల్లి పి.హెచ్.సి
మరియు సిబ్బంది

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
C.P.P.H.P వెల్ఫేర్ అసోషియేషన్ (P.M.P)
గణపవరం మరియు పశ్చిమ గోదావరి జిల్లా
N. జయసూర్య - రాష్ట్ర ముఖ్య సలహాదారు
A.R.K. పరమేశ్వర్లు - పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు
M. సత్యనారాయణ - గణపవరం మండల అధ్యక్షులు
U.S. శ్రీనివాసరావు - గణపవరం మండల కార్యదర్శి

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥ రాజేష్ గారికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
వీరవాసరం, పశ్చిమగోదావరి జిల్లా
వైద్యాధికారి మరియు సిబ్బంది
నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తున్న వైద్యులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
సబ్బితి చిట్టిబాబు M.P.H.A Male - పెర్కిపాలెం సబ్ సెంటర్ - వీరవాసరం P.H.C.
యాళ్ళ మోహనరావు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం - భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో నిరంతరం ప్రజల మన్ననలు పొందుతూ సేవలందిస్తున్న వైద్యులకు మరియు సిబ్బంది అందరికీ ఇవే మా హృదయపూర్వక "డాక్టర్స్ డే" శుభాకాంక్షలు
డా॥ సరాబు సునీల్ గారు
కాళ్ళ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
శ్రీ సాయి గౌరీ శంకర్ ఆయుర్వేద ఫార్మశి
గుంపర్రు - 534 266, ప॥గో॥జిల్లా Mfg.L.C.No.1486/AYUR, G.M.P. సర్టిపై పొందిన సంస్థ
ఫోన్: 08814-223676, సెల్: 94406 95259, 99084 03379
అన్ని మందుల షాపులలో దొరుకును
• అనాస అరుకు: చంటి పిల్లలకు సమస్త అనాసలకు లివర్ & స్ప్లీన్ వ్యాధులకు జ్ఞాపకశక్తికి చక్కని మందు, ఎల్లప్పుడు వాడవచ్చును.
• గరికపైల్స్: మూలవ్యాధులకు, భగందరం (ఫిస్టులా) చక్కని మందు ఈ మందు ఆసనంపై వ్రాయవలెను
• గరిక స్కిన్: చర్మ వ్యాధులకు, కాళ్ళు పగుళ్ళకు, మొండి జాతి కురుపులకు, గజ్జికి, చంటి పిల్లలకు వచ్చు ముడ్డి ఎర్రబారుట, బొడ్డు పచ్చికి చక్కని మందు. (పై పూతకు మాత్రమే)
• శ్వేతహరి: శోభికి, తలలో చుండ్రుకు, పేను కొరుకుటకు, ముఖము పై వచ్చు పొక్కులు (పింపుల్స్)కు చక్కని మందు. ఇది మంచి గంధంతో గాని, నిమ్మరసంతో గానిపై పూతకు వ్రాయవలెను.
• స్టాప్ హెయిర్ గ్రోత్ ఆయిల్: ఇది అద్భుతమైన తలనూనె, జుట్టు రాలకుండా, జుట్టు తొందరగా తెల్లబడకుండా, జుట్టు వత్తుగా రావటానికి చక్కని మందు.
• మాదీఫల రసాయనం: త్రేన్పులకు, అజీర్తికి, గర్భిణీ స్త్రీలకు చక్కని మందు ఏరండ తైలం: (గుమ్మటి ఆముదం, వంట ఆముదం) చక్కని విరోచనకారిని.
డా॥ వి.ఎస్.ఎన్.బాలానందం
శ్రీ గౌరీ శంకర్ హాస్పటల్స్, బ్యాంకు వీధి, పాలకొల్లు

ఆస్పత్రికి రావడమే కీలకం

కేన్సర్ చికిత్సపై అంకాలజీ సర్జన్ డాక్టర్ వి.ధర్మేంద్ర కుమార్

రోగులు ఆస్పత్రికి ఏ దశలో వస్తున్నారన్నదే క్యాన్సర్ చికిత్సలో అత్యంత కీలకమని విజయవాడ మణిపాల్ ఆస్పత్రి అంకాలజీ సర్జన్, రోబటిక్ సర్జరీ నిపుణులు డాక్ట్ వి. ధర్మేంద్ర కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన వివరించారు. 'ఏ మాత్రం అనుమానం వచ్చినా ఆస్పత్రికి వచ్చి అవసరమైన అన్ని పరీక్షలు చేయించుకోవాలి. మొదటి దశలోనే ఆస్పత్రికి వస్తే 80 నుండి 90శాతం వరకు క్యాన్సర్ నయం అయ్యే అవకాశం ఉంది. రెండవ దశలో వస్తే 70 నుండి 80శాతం వరకే నయం అయ్యే అవకాశం ఉంది. 3 వ దశలో ఇది 40నుండి 50 శాతానికి తగ్గుతుంది. అదే నాల్గవ దశకు వ్యాధి చేరుకుంటే కొద్దిమందికి మాత్రమే వ్యాధి నయమయ్యే అవకాశం ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'దీనిని బట్టే రోగి సకాలంలో ఆస్పత్రికి రావడం అనేది ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చు' అని డాక్టర్ ధర్మేంద్ర కుమార్ అన్నారు. ఇంటర్వ్యూ పూర్తి వివరాలు

ప్రశ్న: కేన్సర్ అంటే ఏమిటి?

జవాబు: క్యాన్సర్ అనేది శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి, వేగంగా పెరిగి, అవాంఛనీయంగా శరీర అవయవాలను ఆక్రమించి, వాటి పనితీరును దెబ్బతీసే తీవ్రమైన వ్యాధి. సాధారణంగా శరీర కణాలు పుట్టి, పనిచేసి, మరణిస్తాయి. కానీ కొన్ని కణాలు అలా చనిపోకుండా, నియంత్రణ తప్పి, వేగంగా పెరుగుతూ క్యాన్సర్ కణితిగా మారతాయి. ఇవి పుట్టిన చోట మాత్రమే కాకుండా, రక్తం ద్వారా లేదా లింఫ్ వ్యవస్థ ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, అక్కడ కూడా ప్రభావం చూపుతాయి.

ప్రశ్న: కేన్సర్ వచ్చే కారణాలు ఏమిటి?

జవాబు : క్యాన్సర్ రావడానికి ఒక కారణం అంటూ లేదు. కుటుంబంలో అప్పటికే క్యాన్సర్ ఉంటే, జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే అవకాశం ఉంది. ఆహారం, జీవనశైలి అలవాట్లు, (పొగత్రాగడం, మద్యపానం,) ప్రమాదకర రసాయనాలు, అధిక రేడియేషన్ వచ్చే ప్రాంతాల్లో ఉండటం, కొన్ని రకాల వైరస్‌లు (హెచ్‌పివి హెపటైటిస్ బి, సి), కొన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాయామ లోపం వంటివి కూడా క్యాన్సర్‌కు కారణం కావచ్చు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను నివారించే అవకాశమూ ఉంది.

ప్రశ్న: మనదేశంలో ఎక్కువగా కనిపించే కేన్సర్లు ఏవి?

జవాబు : ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణ భారతంలో కడుపు, పేగు, అన్నవాహిక క్యాన్సర్లు అధికంగా కనపడతాయి. ఇక్కడి ప్రజలు పులుపు, కారం,మసాల వంటలతో పాటు ఊరగాయ పచ్చళ్లు ఎక్కవగా తినడం దీనికి కారణం. జీవనశైలి కూడా కొంత కారణం, అలాగే పురుషులలో ఎక్కవగా ఊపిరితిత్తులు, నోటి, ప్రోస్టేట్ క్యాన్సర్లు కనిపిస్తున్నాయి. . స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ అత్యధికంగా ఉంటోంది. దాని తర్వాత గర్భాశయ, అండాశయ క్యాన్సర్లు ఉన్నాయి.

ప్రశ్న: కేన్సర్‌ను ఎలా గుర్తించాలి?

జవాబు : ప్రతి క్యాన్సర్‌కు వేర్వేరు లక్షణాలు ఉంటాయి. మెదడు క్యాన్సర్‌కు తరచూ తలనొప్పి, ఫిట్స్, జ్ఞాపకశక్తి కోల్పోవడం కనిపిస్తాయి. నోటి క్యాన్సర్‌కు నోటి పుండ్లు, రక్తస్రావం, మెడలో గడ్డలు, దంతాల మధ్య వాపు వస్తుంది. రొమ్ము క్యాన్సర్‌లో గడ్డలు, చనుమొన దగ్గర రక్తస్రావం, రొమ్ము ఆకారంలో మార్పు కనిపిస్తుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్‌లో దగ్గు, ఛాతీ నొప్పి, శ్వాసకష్టాలు ఉంటాయి. కాలేయ క్యాన్సర్‌లో జాండీస్, ఆకలిలేకపోవడం, వాంతులు, పొట్ట ఉబ్బిపోవడం కనిపిస్తుంది. ఎముక క్యాన్సర్‌కు ఎముకల్లో వాపు, నొప్పి లక్షణాలు ఉంటాయి. బ్లడ్ క్యాన్సర్‌కు చేతుల మీద మచ్చలు, గడ్డలు, వాపులు, రక్తం పోవడం, చిగుళ్ల నుండి రక్తస్రావం తదితర లక్షణాలు కనిపిస్తాయి. పేగు క్యాన్సర్‌కు మలం నుండి రక్తం పడటం, మల విసర్జన సమయంలో నొప్పి ఎక్కువగా ఉండటం,కడుపునొప్పి, ఉబ్బసం వంటివి కనపడతాయి.గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్లలో రక్తస్రావం (కలయిక తరువాత, రుతుస్రావాల మధ్య) వైట్ డిశ్చార్జ్ ఉంటుంది. ఈ లక్షణాలు కనిపించగానే క్యాన్సర్ ఉన్నట్లు కాదు. కానీ, ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవడం అన్ని విధాల మేలు.

ప్రశ్న: కేన్సర్ నిర్ధారణకు ఏమి చేస్తారు?

జవాబు : బ్లడ్ క్యాన్సర్‌కు రక్తపరీక్షలు, బోన్‌మారో టెస్ట్ చేస్తారు. వీటివల్ల అసాధారణంగా ఉండే బ్లడ్ కౌంట్‌లు తెలుస్తాయి. ఇతర సాలిడ్ క్యాన్సర్లకు ఎక్స్-రే, అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, పెట్ స్కాన్ తీయాల్సిఉంటుంది. అనుమానాస్పద గడ్డకు సూది పరీక్ష (FNAC) చేస్తారు. అవసరమైతే బయాప్సీ ద్వారా కణితిని ల్యాబ్‌కు పంపిస్తారు. ఆ తర్వాత క్యాన్సర్ దశను (స్టేజింగ్)పెట్ లేదా సిటి స్కాన్ ద్వారా గుర్తిస్తారు. దీంతో రోగ నిర్ధారణ పూర్తవుతుంది. ఆ తరువాతది అత్యంత కీలకమైన ఘట్టం! అది చికిత్స ప్రణాళికను రూపొందించడం. దీనికోసం 'ట్యూమర్ బోర్డు' సమావేశం అవుతుంది. ఈ బోర్డులో ఆంకాలజీ సర్జన్, మెడికల్ ఆంకాలజిస్టు, రేడియేషన్ ఆంకాలజిస్టు, పాథాలజిస్టు, రేడియాలజిస్టు ఇలా వివిధ విభాగాలకు చెందిన నిపుణులు ఉంటారు. ఈ సమావేశంలో రోగి ఆరోగ్యం, క్యాన్సర్ దశ వీటన్నింటిని పరిశీలించి, చికిత్సకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తాం. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిందేమిటంటే చికిత్స ఒక్కో రోగికి ఒక్కో రకంగా ఉంటుంది. అందరికీ ఒకే రకంగా ఉండదు. క్యాన్సర్‌కు చికిత్స అందించే పెద్ద ఆస్పత్రులలో సాధారణంగా ఈ తరహా ఏర్పాటు ఉంటుంది.

ప్రశ్న: కేన్సర్ చికిత్సా విధానాలు వివరించండి

జవాబు : క్యాన్సర్ చికిత్స మూడు ప్రధాన విభాగాలుగా ఉంటుంది,. . శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించడం, మందుల ద్వారా క్యాన్సర్ కణాలను చంపడం, రేడియేషన్ థెరపీ ద్వారా క్యాన్సర్ కణాలను నాశనం చేయడం వంటివి. క్యాన్సర్ స్థితిని బట్టి కొందరికి ఈ మూడు చేయవలసి రావచ్చు. మరికొందరికి ఆ అవసరం రాకపోవచ్చు. వీటితో పాటు ఇమ్యూనోథెరపీ, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వంటివి కూడా అందుబాటులోకి వచ్చాయి. సర్జరీలలో కూడా రోబోటిక్ సర్జరీ, మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ (తక్కువ కోత) ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ వంటి ఆధునిక పద్ధతులు ఉన్నాయి. దశ, రోగి ఆరోగ్య పరిస్థితి, క్యాన్సర్ రకం బట్టి చికిత్స మారుతుంది. కొన్ని రకాల క్యాన్సర్లకు సర్జరీ అవసరం కూడా ఉండకపోవచ్చు. రెక్టల్ క్యాన్సర్లలో (మల ద్వార) కొన్ని రకాలకు ఇమ్యునోథెరపి ద్వారా పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉంది. వీరికి మాలిక్యులర్ టెస్ట్ చేస్తాం. దీనికి పాజిటివ్‌గా వస్తే ఇమ్యునో థెరపి ద్వారా వైద్యం చేయించుకోవచ్చు. ప్రస్తుతం మాలిక్యులర్ బేస్డ్ ట్రీట్‌మెంట్ కీలకంగా మారుతోంది.

ప్రశ్న: కేన్సర్ వచ్చిన భాగాన్ని పూర్తిగా తొలగించాల్సిదేనా?

జవాబు : కాదు. ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ ఇదే. రొమ్ము క్యాన్సర్ వస్తే గతంలో దానిని పూర్తిగా తొలగించడమే మార్గమని భావించేవారు. ఇప్పుడు రొమ్మును తొలగించాల్సిన అవసరం లేదు. క్యాన్సర్ గడ్డను మాత్రమే ఇప్పుడు తొలగిస్తున్నాం. మిగిలిన రొమ్మును సర్జరీకి ముందు ఉన్న ఆకారంలోకి తీసుకువచ్చి, కాస్మటిక్ రిజల్ట్ తీసుకువచ్చి వైద్యం చేస్తున్నాం. అదే విధంగా ఊపిరితిత్తులకు క్యాన్సర్ వస్తే గతంలో ఎక్కువ భాగాన్ని తొలగించేవారు. ఇప్పుడు క్యాన్సర్ సోకిన భాగాన్ని మాత్రమే తీసివేస్తున్నాం. రెక్టల్ క్యాన్సర్లలో కూడా గతంలో పూర్తిగా పేగును తొలగించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితిమారింది. పెద్దపేగు (కొలాన్) క్యాన్సర్‌లో గతంలో మలాన్ని తీసుకువచ్చే భాగాలను బయటకు పెట్టేవారు. దీంతో చాలా మంది ఆ సర్జరీ చేసుకోవడానికి సిద్ధపడేవారు కారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. రోబోటిక్ సర్జరీ, స్టాపులర్ సర్జరీ వంటి ఆధునిక పద్దతులు అందుబాటులోకి రావడంతో 95శాతం కేసులలో అటువంటి అవసరం రావడం లేదు.

ప్రశ్న: రోబోటిక్ సర్జరీ ప్రత్యేకత ఏమిటి?

జవాబు : గతంలో పొట్ట పేగుకు క్యాన్సర్ వస్తే ఆ ప్రాంతం మొత్తాన్ని తెరిచి, సర్జరీ చేయాల్సివచ్చేది. ఇది రోగికి విపరీతమైన శ్రమ ఇవ్వడంతో పాటు, అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్‌కు దారి తీసేది. ఇప్పుడు కీ హోల్ సర్జరీ, రోబోటిక్ సర్జరీల వంటివి అందుబాటలోకి వచ్చాయి. రోబోటిక్ సర్జరీ అంటే అంతా రోబోలు చేస్తాయన్న అభిప్రాయం ఉంది. కానీ, అది సరికాద.రోబోల సహాయంతో సర్జన్ చేసే శస్త్ర చికిత్స ఇది. చిన్న రంధ్రాల ద్వారా రోబోటిక్ చేతుల సాయంతో శస్త్రచికిత్స చేస్తారు. దీనిలో 3డి విజన్ ఉంటుంది. చిన్న చిన్న నరాలను కూడా పూర్తిగా చూడగలం. అందువల్ల సర్జరీలో అత్యంత ఖచ్చితత్వం వస్తుంది. తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితంగా కోలుకోవడం, ఆసుపత్రి జీవితం తక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. ముఖ్యంగా పేగు, గర్భాశయ, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్‌లలో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు.

ప్రశ్న: కేన్సర్ చికిత్సలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) పాత్ర ఏమిటి?

జవాబు : క్యాన్సర్ చికిత్సలో ఎఐ సానుకూల పాత్ర పోషిస్తోంది. రోగ నిర్ధారణలో దీని పాత్ర కీలకంగా మారుతోంది. సిటి, ఎంఆర్ఐ, పెట్ స్కాన్‌లను ఎఐతో విశ్లేషించగలుగుతున్నాం. ఫలితంగా చాలాచిన్న అంశాలను కూడా గుర్తిస్తున్నాం.

ప్రశ్న: 4వ దశ క్యాన్సర్‌కు ఇప్పటికీ చికిత్సలేదా?

జవాబు : క్యాన్సర్ 4వ దశలోనూ ప్రస్తుతం ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. HIPEC సర్జరీ ద్వారా కడుపు, అండాశయ క్యాన్సర్లకు ప్రత్యేకంగా చికిత్స చేస్తున్నారు. టార్గెట్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి వైద్య విధానాలతో కొంతమంది జీవితకాలాన్ని పెంచుకోవచ్చు

ప్రశ్న: కేన్సర్‌కు వ్యాక్సిన్లు ఏవైనా ఉన్నాయా?

జవాబు :మహిళలో సర్వైకల్ (గర్బసంచి ముఖద్వార) క్యానర్ ఎక్కువగా ఉంటోంది. దీనికి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ప్రధాన కారణం. ఈ వైరస్‌వల్ల గర్బసంచి ముఖద్వార క్యాన్సర్ వస్తోంది. గత ఐదారు సంవత్సరాలుగా దీని నివారణకోసం వ్యాక్సిన్‌లు తయారు చేస్తున్నారు. ప్రస్తుతం 9 స్ట్రెయిన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. ఇది చేయించుకోవడం వలన గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్ నుండి రక్షణ లభిస్తుంది. అయితే, 9 సంవత్సరాల నుండి పెళ్లి చేసుకునే వయసు 21 ఏళ్లలోపు (మొదటి లైంగిక కలయికకు ముందు) గానే ఈ వ్యాక్సిన్‌ను చేయించుకోవాలి. అలా తీసుకుంటే 95 శాతం రక్షణ లభిస్తుంది. అలాగే కాలేయ క్యాన్సర్ నివారణకు హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఉంది. ఈ రెండు వ్యాక్సిన్లను ముందస్తుగా వేయించుకోవడం ద్వారా ఆ భాగాలకు వచ్చే క్యాన్సర్‌ను నివారించవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా ఈ వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుతున్నారు.

ప్రశ్న: ప్రభుత్వ ఆస్పత్రులలో కేన్సర్ చికిత్సలు ఎలా ఉన్నాయి?

జవాబు : ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు ఉంటున్నాయి. క్యాన్సర్ నివారణకు శిక్షణ పొందిన పలువురు నిపుణులు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందిస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో NATCO క్యాన్సర్ సెంటర్ ఉంది. అక్కడ ఆధునిక రేడియేషన్ యంత్రాలు, సిటి, పెట్ స్కాన్ సౌకర్యాలు ఉన్నాయి. ట్రైన్డ్ సర్జన్లు, మెడికల్ అంకాలజిస్టులు

ఉన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం మెట్రో నగరాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు జిల్లా కేంద్రాల్లోని అస్పత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

ప్రశ్న: కేన్సర్‌కు చికిత్స అంటే ఖర్చుతో కూడుకున్నది కదా! ..?

జవాబు : ఆర్థిక సహకారం కోరుకునే వారికి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా సహకారం అందిస్తోంది. అలాగే ఇహెచ్‌ఎస్‌ను కూడా వినియోగించుకోవచ్చు. ఫండ్ రైజింగ్ చేయడం ద్వారా కొందరికి సహాయం అందుతోంది. అలాగే మా ఆస్పత్రిలో డాక్టర్లం కలిసి 'చేయూత' అనే ట్రస్ట్ ఏర్పాటు చేశాం. బ్లడ్ క్యాన్సర్లు నయం చేయగల స్థితిలో ఉండి, ఆర్థికంగా స్తోమత లేని వారికి ఆ ట్రస్ట్ ద్వారా వైద్యం చేస్తున్నాం. ఉదాహరణకు లుకేమియాతో బాధపడే చిన్నారులకు ఇలా వ్యైదం అందిస్తున్నాం. చిన్న పిల్లలకు మన ప్రాంతంలోనే కనిపించే ఎపిఎంఎల్ అనే క్యాన్సర్‌కు ఉచితంగా చికిత్స చేస్తున్నాం.

ప్రశ్న: కేన్సర్ రాకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

జవాబు : పొగత్రాగడం, మద్యపానం మానేయాలి. అధిక కొవ్వు, ప్రాసెస్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ తగ్గించి, తాజా పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. 40 ఏళ్ల తర్వాత రొమ్ము, సర్వికల్ క్యాన్సర్లకోసం పాప్ స్మియర్ టెస్ట్ చేయించుకోవాలి. 50 సంవత్సరాల పురుషులు ప్రోస్టేట్, పేగు , నోటి క్యాన్సర్ల కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇన్ఫెక్షన్ల నివారణకు వ్యాక్సిన్లు వేయించుకోవాలి.

ప్రశ్న: భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్స ఏ దిశగా ఉంటుంది?

జవాబు : భవిష్యత్తులో మాలిక్యులర్, జెనొమిక్ మెడిసిన్ ఆధారంగా వ్యక్తిగత వైద్యం అందుబాటులోకి రానుంది. ఎఐ ఆధారిత వైద్య విధానం ద్వారా క్యాన్సర్‌ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఇమ్యూనోథెరపీ విస్తతంగా అందుబాటులోకి రానుంది. సర్వికల్ క్యాన్సర్ మాదిరిగా ఇతర క్యాన్సర్లకు కూడా వ్యాక్సిన్లు అభివద్ధి చేసే అవకాశం ఉంది.

ప్రశ్న: చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని సంప్రదిస్తు ఉండాలా?

జవాబు : ఇది చాలా ముఖ్యం. కేన్సర్ చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. చికిత్స పూర్తయిన మొదటి సంవత్సంర ప్రతి మూడు నెలలకోసారి, రెండు, మూడు సంవత్సరాలు ప్రతి నాలుగు నెలలకోసారి. నాలుగు-ఐదు సంవత్సరాల్లో ప్రతి ఆరు నెలలకోసారి వైద్యుడ్ని రోగి కలవాల్సిఉంటుంది.

ప్రశ్న: కేన్సర్ నయమైన తరువాత రోగి ఎటువంటి జీవితాన్ని గడపవచ్చు?

జవాబు : కుటుంబ జీవితాన్ని, సాంఘీక జీవితాన్ని మాములుగా గడపవచ్చు. అన్ని రకాల పనులు చేయవచ్చు. పొగాకు నమలడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటంతో కొన్ని రకాల ఆహార నియమాలు పాటించడం మంచింది. అదే విధంగా క్యాన్సర్ వ్యాధిపైన ప్రజల్లో చైతన్యం పెంచడానికి కృషి చేయాలి. రోగులకు స్ఫూర్తిదాయకంగా వ్యవహరిస్తే బాగుంటుంది.

పక్షవాతం గురించి తెలుసుకుందాం

పక్షవాతం అంటే మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులోని ఒక చోట రక్త ప్రవాహము ఆగిపోయినా లేదా రక్తనాళం చిట్లినా, గడ్డ కట్టినా పక్షవాతం వస్తుంది. ఇలా జరిరినపుడు, మెదడు కణాలలో ఆక్సిజన్ కొరత కలుగుతుది. ప్రతి రెండు సెకన్లకి ప్రపంచంలో ఒకరు స్ట్రోక్ వలన బాధపడుతున్నారు. ప్రతి ఆరు సెకన్లకు ఒకరు స్ట్రోక్ వలన మరణిస్తున్నారు. ప్రతి ఆరు సెకన్లకు ఒకరి జీవన నాణ్యత శాశ్వతంగా మారిపోతుంది.

పక్షవాతం లక్షణాలు

ఈక్రింది లక్షణాలను బట్టి పక్షవాతంగా గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాపాడుకోవచ్చు.

★ హఠాత్తుగా ఒక పక్క కాలు, చేతుల్లో తిమ్మిరి లేదా బలహీనత

★ హఠాత్తుగా తికమక లేదా అర్థం చేసుకోవడం కష్టం

★ హఠాత్తుగా మాట తనబడటం

★ మనం ఆహారం తీసుకునే సమయంలో మింగడంఓ ఇబ్బంది.

★ హఠాత్తుగా ఒక కంటిలోనూ లేదా రెండు కళ్లల్లోనూ చూపు తగ్గడం.

★ఏదైనారెండుగా కనిపించడం లేదా నడవడంలో కష్టం. తల తిరుగుడు సమతుల్యత లేదా సమన్వయం కోల్పోవడం

★ ఏకారణం లేకుండానే హఠాత్తుగా విపరీతమైన, తలనొప్పి.

పై లక్షణాలు కనపడిన వెంటనే వీలైనంత త్వరగా రోగిని ఆసుపత్రికి తీసుకువెళ్లాలి. ఎందుకంటే థ్రోంబోలైటిక్ థెరపిని కొందరు రోగులలో ఇస్తే అది పక్షవాత లక్షణాలను తగ్గిస్తుంది.

ఆహార అలవాట్ల మార్పుతోనే నివారణ..

మన అలవాట్లు మానుకుంటే .. చక్కటి ఆహారం తీసుకోవడం వలన 80 శాతం స్ట్రోక్‌లను నిరోధించొచ్చు. ముఖ్యంగా ఇవి పాటించాలి.

★ అధిక రక్తపోటు (బిపి) , షుగర్‌ను అదుపులో ఉంచుకోవాలి.

★ పొగ త్రాగడం, మధ్యపానం మానేయాలి.

★ ఉప్పు తక్కువగా తీసుకోవాలి. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలి.

★ ఎక్కువ బరువు ఉంటే తగ్గించుకుని మరలా పెరగకుండా చూసుకోవాలి.

★ ముఖ్యంగా మానసిక ఆందోళన, ఒత్తిడిని తగ్గించుకోవాలి.

పక్షవాతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

పక్షవాతానికి గురైన వారు కుములిపోవడం, కృంగుబాటుకు గురికావడం ఉంటుంది. ఎక్కడైనే పక్షవాతంకు గురయ్యారో అక్కడ నొప్పి ఉంటుంది. మతిమరుపు కూడా ఉంటుంది. అయితే సమయానికి మందులు వేసుకోవడం, సమయానికి డాక్టర్‌ను సంప్రదించాలి. పక్షవాతానికి గల కారణాలను నియంత్రించుకోవాలి. ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ఆకుపేషనల్ థెరపీ కూడా అవసరం .

నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

గాయత్రి ఒకేషనల్

జూనియర్ కళాశాల కరస్పాండెంట్ లూదిరాజు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో విజ్ఞానంపై ఆసక్తి పెంచి, వృత్తిపరమైన అవకాశాలను అందించడమే గాయత్రి ఒకేషనల్ జూనియర్ కాలేజీ లక్ష్యమని కరస్పాండెంట్ లూదిరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. జంగారెడ్డిగూడెంలో ఈ విద్యాసంస్థ విద్యలోనూ, విజయంలోనూ అగ్రస్థానంలో నిలుస్తోందన్నారు. 2025 ఇంటర్ ఫలితాల్లో కుంజ రాణి 486 మార్కులతో జిల్లా స్థాయి టాపర్‌గా నిలవడం ఈ కాలేజీలో విద్యనందించే నాణ్యతకు బలమైన సాక్ష్యమని చెప్పారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అద్భుతమైన పాఠ్య పద్ధతులు, విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రోత్సాహం, ప్రాక్టికల్, వృత్తిపరమైన శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ తమ కళాశాల ప్రత్యేకతలని తెలిపారు.

అందుబాటులో ఉన్న కోర్సులు..

- ఎంఎల్‌టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్)
- ఎంపిహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్-మహిళ)
- వెటర్నరీ
- పిటి (ఫిజియోథెరపీ)
- సిపి, ఎం (అగ్రికల్చర్)
- ఫిషరీష్ (ఆక్వాకల్చర్)
- సిఇటి (సివిల్ ఇంజినీరింగ్ టెక్నీషియన్)
- సిఎస్ఇ (కంప్యూటర్ సైన్స్)

దంతాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

దంత వైద్య నిపుణురాలు డాక్టర్ మల్లుల జ్ఞానేశ్వరి

ప్రజాశక్తి - పాలకొల్లు

గతంలో 50, 60 సంవత్సరాలు దాటిన వారికి దంత సమస్యలు వచ్చేవి. అయితే ఆధునిక సమాజంలో టెక్నాలజీ పెరిగే కొద్దీ 10, 20 సంవత్సరాల బాలురు, యువతకు కూడా దంత సమస్యలు వస్తున్నాయి. దీంతో చిన్న పట్టణాల్లో సైతం పదుల కొద్దీ దంత వైద్యశాలలు ఏర్పడుతున్నాయి. ఈ సందర్భంగా ప్రజాశక్తి పాలకొల్లుకు చెందిన దంత వైద్య నిపుణులు డాక్టర్ మల్లుల జ్ఞానేశ్వరిని పలుకరించగా ఆమె పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న : 10, 20 సంవత్సరాల వయసు వారికి దంత సమస్యలు రావడానికి కారణం?

డాక్టర్ : ఆహారపు అలవాట్లే ప్రధాన కారణం. ఆహారంతో పాటు కెమికల్స్ కూడా తినడం వల్ల దంత సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయి. భోజనం చేశాక నోరు పుక్కిలించుకునే అలవాటు గతంలో ఉండేది. నేటి యువతలో ఇది తగ్గింది. పైగా నామోషీ పడుతున్నారు. ఇది దంత వ్యాధులు పెరగడానికి ప్రధాన కారణం.

ప్రశ్న : గతంలో కేవలం వేపపుల్ల వాడితే దంత సమస్యలు వచ్చేవి కాదు. నేడు ఎందుకు దంత వ్యాధులు పెరుగుతున్నాయి?

డాక్టర్: గతంలో వేప పుల్లతో శుభ్రపర్చుకునేవారు. ఇప్పుడు అనేక బ్రెష్‌లు వాడుతున్నా దంతాలు శుభ్ర పర్చుకునే విధానంలో తేడా ఉంది. ప్రస్తుతం ఎక్కువగా తోమితే దంతాలు బాగా శుభ్రం అవుతాయని యువత నమ్ముతోంది. ఇది తప్పు. సాఫ్ట్ బ్రెష్‌తో కిందకు పైకి పాచి పోయేలా శుభ్ర పర్చుకోవాలి.

ప్రశ్న : దంతాలు బాగుండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలి?

డాక్టర్ : గతంలో కుటుంబమంతా ఇంటి భోజనం చేసేవారు. ఆధునిక సమాజంలో అందరూ కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బయట ఆహారం తినాల్సిన పరిస్థితి కుటుంబాల్లో ఏర్పడింది. గతంలో జ్ఞాన దంతాలు, పెద్ద దవడ ఉండేది. అయితే దవడ సైజు తగ్గడం వల్ల దంతాలు ఒకదానిపై ఒకటి ఏర్పడడం జరుగుతోంది. దీంతో దంతాల సందుల్లో ఆహారం ఇరుక్కుని అది ఫాస్ట్‌గా పాచి ఏర్పడుతోంది. దంతాలు పూర్తిగా పాడయ్యాక ఊడిపోయే దశలోనే వాటిని ప్రజలు గుర్తిస్తున్నారు.

ప్రశ్న: వైద్యులను ఎన్ని నెలలకోసారి సంప్రదించాలి?

డాక్టర్: దంతాలకు సంబంధించి సమస్యలు ఉంటే 6 నెలలకు, ఏ సమస్యలు లేకపోయిన ఏడాదికి ఒకసారి చెక్ చేయించుకోవడం ఉత్తమం.

ప్రశ్న: దంత వ్యాధులను ప్రాథమికంగా ఎలా గుర్తించాలి?

డాక్టర్ : అద్దంలో దంతాలను తరచూ చూస్తుండాలి. దంతాలపై తొలుత చిన్న మచ్చలుగా ఏర్పడుతుంది. తరువాత అది గుల్లగా మారుతుంది. దాన్ని మనం పట్టించుకోకపోతే చిల్లు పెద్దదై నరాలు పాడై పోయి, ఊడిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రాథమిక దశలో పట్టించుకోకపోవడం వల్ల ట్రీట్మెంట్ బట్టి ఖర్చు కూడా వేలకు పెరుగుతుంది. అందుకే ప్రాథమిక దశలో మచ్చలు ఏర్పడినప్పుడు 2, 3 వందల రూపాయలతో ఫిల్లింగ్ చేస్తే సరిపోతుంది. పన్ను తీసి పెట్టాల్సి వస్తే వేలల్లో ఖర్చవుతుంది. దీన్నిబట్టి ప్రజలు దంతాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగం

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇవి రాష్ట్ర శ్రేయస్సు, మానవ వనరుల అభివద్ధిని దెబ్బతీస్తున్నాయి. మహిళలు, పిల్లల ఆరోగ్యం, పోషకాహార లోపం, శిశు మరణాలు, అసురక్షిత తాగునీటి కారణంగా డయేరియా వ్యాధులు, గ్రామీణ ఆరోగ్య మౌలిక సదుపాయాల కొరత, సంస్థాగత ప్రసవ సౌకర్యాల అవసరం, క్యాన్సర్ కేసుల పెరుగుదల, తక్కువ ఆరోగ్య బడ్జెట్ వంటి సమస్యలు సమగ్ర సంస్కరణల అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. 2025 ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్, "ఆరోగ్యకర ప్రారంభం - ఆశాజనక భవిష్యత్తు" (హెల్దీ బిగినింగ్స్ - హోప్‌ఫుల్ ఫ్యూచర్స్), పిల్లలు, సమాజానికి ఆరోగ్యకరమైన పునాదులను నిర్మించడం ద్వారా సుస్థిర భవిష్యత్తును సాధించే దిశగా మార్గదర్శనం చేస్తుంది. ఈ థీమ్‌కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను విడనాడి, ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా నిర్ధారించే చట్టాన్ని అమలు చేయాలి, తద్వారా ప్రతి వ్యక్తికి ఆరోగ్యకరమైన ప్రారంభం లభించి, ఆశాజనక భవిష్యత్తు ఏర్పడుతుంది.

మన రాష్ట్రంలో మహిళలు, పిల్లల ఆరోగ్యం ఆందోళనకర స్థితిలో ఉంది. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 (2019-20) నివేదిక ప్రకారం, 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 31.2 శాతం మంది కుంగిపోయారు, 29.6 శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారు, 63 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. గర్భిణీ కాని మహిళలలో 59 శాతం, గర్భిణీ మహిళలలో 54 శాతం మంది రక్తహీనతతో ఉన్నారు. 2024లో శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి జననాలకు 25గా నమోదైంది. ఈ గణాంకాలు దక్షిణాది రాష్ట్రాలలోకెల్లా మన రాష్ట్రంలోనే అత్యధికంగా ఉండడం ఆందోళన కల్గిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన జిల్లాల్లో ఈ సమస్యలు మరింత తీవ్రంగా ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడం, రక్తహీనత నివారణ కోసం ఐరన్ సప్లిమెంట్లను సమర్థవంతంగా అందించడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తరించడం ఈ సమస్యలను తగ్గించడంలో కీలకం. అయితే ఈ సమస్యలను పరిష్కరించడానికి ఆరోగ్య బడ్జెట్‌ను రాష్ట్ర డిజిపిలో 6 శాతానికి పెంచాలని ప్రజా ఆరోగ్య వేదిక డిమాండ్ చేస్తోంది. ఎందుకంటే ప్రస్తుత 1.24 శాతం కేటాయింపు జాతీయ ఆరోగ్య విధానం 2017లో సిఫార్సు చేసిన 2.5 శాతం కంటే చాలా తక్కువ.

అసురక్షిత తాగునీరు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్యానికి పెను సవాలుగా మారింది. 2024లో విజయనగరం జిల్లా గుర్ల మండలంలో డయేరియా వ్యాధి వ్యాప్తి చెంది, సుమారు 140 మంది ఆసుపత్రిలో చేరారు. 8 మంది మరణించారు. ఈ సంఘటనకు కలుషిత తాగునీరే కారణమని గుర్తించిన అధికారులు, గ్రామంలోని బోరుబావులను మూసివేసి, నీటి నమూనాలను పరీక్షలకు పంపారు. ఇలాంటి సంఘటనలు చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు వంటి జిల్లాల్లో కూడా నమోదయ్యాయి. ఇక్కడ డయేరియా కేసులు అధికంగా ఉన్నాయి. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 ప్రకారం, రాష్ట్రంలోని 60 శాతం కంటే ఎక్కువ గ్రామీణ గృహాలకు పైప్‌లైన్ ద్వారా సురక్షిత నీటి సరఫరా లేదు. జల జీవన్ మిషన్ ద్వారా 2019లో 16 శాతం నుండి 2023లో 62 శాతం గృహాలకు నీటి సరఫరా పెరిగినప్పటికీ, నీటి నాణ్యత, స్థిరమైన సరఫరా ఇంకా సవాళ్లుగా ఉన్నాయి. ఫ్లోరైడ్, ఆర్సెనిక్ వంటి రసాయన కలుషితాలు, బాక్టీరియా కల్మషాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ప్రభుత్వం 2025లో అందరికీ సురక్షిత తాగునీటిని నిర్ధారించేందుకు నీటి నాణ్యత పరీక్షలను బలోపేతం చేయడం, క్లోరినేషన్ వంటి చర్యలను విస్తరించడం, గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన నీటి సరఫరా వ్యవస్థలను నిర్మించడం అత్యవసరం.

ఆరోగ్య హక్కు చట్టం అవసరం

గ్రామీణ ఆరోగ్య మౌలిక సదుపాయాలు కూడా అనేక లోపాలతో సతమతమవుతున్నాయి. నెల్లూరు జిల్లాలో 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై నిర్వహించిన అధ్యయనం ప్రకారం, ఈ కేంద్రాలలో పరికరాలు, సిబ్బంది, మందుల కొరత ఉంది. 53.3 శాతం కేంద్రాలలో వీల్‌చైర్ స్లోప్‌లు లేవు. ఇది వికలాంగుల అవసరాల పట్ల సదుపాయాలు కల్పించడంలో లోపాన్ని సూచిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల కొరత వల్ల గర్భిణీ స్త్రీలు సకాలంలో ఆసుపత్రులకు చేరుకోలేకపోతున్నారు. ఇది మాతా-శిశు మరణాలకు దోహదపడుతోంది. ఏజెన్సీలో అనేక ప్రాంతాలలో రవాణా సదుపాయాల లోపం కారణంగా నేటికి ప్రసవ సమయంలో మహిళలను డోలీలలో తీసుకు వెళ్లే పరిస్థితి ఉంది. సరైన సదుపాయాలు కల్పించి సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం ఈ మరణాలను తగ్గించడంలో కీలకం. అందుకోసం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో లేబర్ రూమ్‌లను మెరుగుపరచడం, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందిని నియమించడం, గ్రామీణ రవాణా సౌకర్యాలను బలోపేతం చేయడం అవసరం. జననీ సురక్ష యోజన వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, గర్భిణీ స్త్రీలలో అవగాహన పెంచడం కూడా అత్యవసరం. రూరల్ ఎమర్జెన్సీ హెల్త్ ట్రాన్స్‌పోర్టేషన్ స్కీమ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా కొండ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సామర్థ్యాన్ని పెంచవచ్చు.

క్యాన్సర్ కేసుల పెరుగుదల ఆంధ్రప్రదేశ్‌లో మరో తీవ్రమైన ఆరోగ్య సవాలుగా మారింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత, తెలంగాణలో ఎంఎన్‌జె ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ వంటి ప్రముఖ క్యాన్సర్ చికిత్సా సంస్థ ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో సమానమైన సౌకర్యం లేకుండా పోయింది. తూర్పు గోదావరి జిల్లాలోని బలభద్రపురం గ్రామంలో ఒకే గ్రామంలో 200 మందికి పైగా క్యాన్సర్ నిర్ధారణ అయింది. వీరిలో 31 మంది వ్యాధి చివరి దశలో ఉన్నారు. 23 మంది కీమోథెరపీ తీసుకుంటున్నారు. 15 మంది ఈ వ్యాధితో ప్రాణాలు కోల్పోయారు. ఈ గణాంకాలు పర్యావరణ కాలుష్యం లేదా జీవనశైలి కారకాలు క్యాన్సర్ వ్యాప్తికి కారణమవుతున్నాయనే ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రత్యేక క్యాన్సర్ ఆసుపత్రి లేకపోవడం వల్ల, గ్రామీణ ప్రాంతాల్లోని రోగులు దూర ప్రాంతాలకు వెళ్లలేక, సకాలంలో చికిత్స పొందలేకపోతున్నారు. ఇది వ్యాధి తీవ్రతను, మరణాలను పెంచుతోంది. ప్రజారోగ్య వేదిక, జన్ స్వాస్థ్య అభియాన్ అనుబంధ సంస్థగా, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను రాష్ట్రంలో సూపర్-స్పెషాలిటీ క్యాన్సర్ ఆసుపత్రి, పరిశోధన కేంద్రాన్ని స్థాపించేందుకు నిధులు కేటాయించాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపుతున్నందున, కేంద్ర సహాయం లేకుండా ఈ సమస్యను పరిష్కరించడం కష్టం. కడపలో రూ.105 కోట్లతో 100 పడకల క్యాన్సర్ ఆసుపత్రి, కర్నూలులో రూ.120 కోట్లతో 200 పడకల స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ స్థాపన ప్రారంభం మంచి పరిణామం అయినప్పటికీ, రాష్ట్రవ్యాప్త అవసరాలను తీర్చడానికి ఇవి సరిపోవు. ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి, కాకినాడలో సూపర్-స్పెషాలిటీ క్యాన్సర్ ఆసుపత్రిని అభివద్ధి చేయడం, విశాఖలో విమ్స్‌ను పరిశోధనా కేంద్రంగా, మంగళగిరిలో ఎయిమ్స్‌ను సమగ్ర ఆసుపత్రిగా బలోపేతం చేయాలి. ప్రైవేటీకరణ విధానాలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం మధ్య, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు కీలకమైన మద్దతును అందిస్తోంది. కానీ దీనిని ప్రైవేట్ బీమా నమూనాతో భర్తీ చేయాలనే ప్రతిపాదనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రైవేట్ బీమా కంపెనీలు లాభాపేక్షతో క్లెయిమ్‌లను తిరస్కరించవచ్చు, ఇది సామాన్య ప్రజలకు ఆరోగ్య సంరక్షణను దూరం చేస్తుంది. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) నమూనాలు కార్పొరేట్ లాభాలను పెంచుతాయి, కానీ ప్రజల ఆరోగ్య హక్కును దెబ్బతీస్తాయి. ఆరోగ్యశ్రీని బలోపేతం చేయడం, ప్రైవేట్ ఆసుపత్రులపై సమర్థవంతమైన నియంత్రణను అమలు చేయడం అవసరం. ప్రస్తుతం, కుటుంబాలు నెలకు సగటున రూ.2,250 మందులపై ఖర్చు చేస్తున్నాయి. ఇది ఆర్థిక భారాన్ని పెంచుతోంది. ఈ భారాన్ని తగ్గించడానికి, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత మందుల సరఫరాను విస్తరించాలి.

ఆరోగ్య సంరక్షణను ప్రతి పౌరుని ప్రాథమిక హక్కుగా నిర్ధారించే ఆరోగ్య హక్కు చట్టం తక్షణం అమలు చేయాలి. ఈ చట్టం ప్రభుత్వ బాధ్యతను స్పష్టం చేస్తుంది. ప్రైవేట్ ఆసుపత్రుల నియంత్రణను బలోపేతం చేస్తుంది.

కోవిడ్-19 మహమ్మారి తర్వాత, క్యాన్సర్, టీబీ, గుండె జబ్బులు వంటి అంటువ్యాధేతర వ్యాధులు పెరిగాయి. ఇవి ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. వ్యాధి నివారణకు సురక్షిత తాగునీరు, టీకాలు, ఆరోగ్యకర జీవనశైలి ప్రచారంపై దష్టి పెట్టాలి. కనీస వేతనాలు, ఉపాధి భద్రత, కాలుష్య నియంత్రణ వంటి సామాజిక-ఆర్థిక కారకాలు కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉదాహరణకు... బలభద్రపురంలో క్యాన్సర్ కేసులకు గల కారణాలను విచారించడానికి పర్యావరణ కాలుష్యంపై పరిశోధనలు చేపట్టాలి. పరిశ్రమల నుండి విడుదలయ్యే రసాయనాలను నియంత్రించాలి.

ఆరోగ్యం మార్కెట్ వస్తువు కాదు, ప్రజల హక్కు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్‌ఒ) థీమ్‌ను స్ఫూర్తిగా తీసుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర సంస్కరణల ద్వారా సురక్షిత తాగునీరు, గ్రామీణ ఆరోగ్య మౌలిక సదుపాయాలు, సంస్థాగత ప్రసవ సౌకర్యాలు, మహిళలు, పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి. అదే సమయంలో, క్యాన్సర్ వంటి అంటువ్యాధేతర వ్యాధులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఆసుపత్రుల స్థాపన, పర్యావరణ కాలుష్య నియంత్రణ, ఆరోగ్య స్క్రీనింగ్‌లను విస్తరించడం అత్యవసరం. ఆరోగ్య హక్కు చట్టం ద్వారా సమానత్వంతో కూడిన ఆరోగ్య వ్యవస్థను నిర్మించడం ఇప్పుడు రాష్ట్రం ముందున్న అతి ముఖ్యమైన లక్ష్యం.

రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థ లోపాల వల్ల అత్యధికంగా ప్రభావితమవుతున్నది స్త్రీలు, పిల్లలే కావడం ఆందోళనకరం. రక్తహీనత, పోషకాహార లోపం, శిశు మరణాలు, సంస్థాగత ప్రసవ సౌకర్యాల కొరత వంటి సమస్యలు స్త్రీలు, పిల్లల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈనేపథ్యంలో, ప్రభుత్వం ఆరోగ్య హక్కు చట్టాన్ని అమలు చేయడంతోపాటు, స్త్రీలు, పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడం, సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం, ఆరోగ్య సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలి. స్త్రీలు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ప్రభుత్వం గుర్తించి, ఈ దిశగా చురుకుగా అడుగులు వేయాలి.

- టి.కామేశ్వర రావు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
ప్రజా ఆరోగ్య వేదిక (జన్ స్వాస్థ్య అభియాన్ అనుబంధ సంస్థ).

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం
గణపవరం, పశ్చిమగోదావరి జిల్లా
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
డా॥ K. ఓంకార్ నాధ్ P.H.C గణపవరం
డా॥ P. కిరణ్మయి P.H.C గణపవరం
CH.O. జలాది విల్సన్‌బాబు P.H.C గణపవరం

వ్యాధుల కాలం.. అప్రమత్తత అవసరం

వి.శాంతిశ్రీ, ముదినేపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి

ప్రజాశక్తి - ముదినేపల్లి

'ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కొంతవరకు రోగాల బారిన పడకుండా ఉండొచ్చు' అని ముదినేపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి వి.శాంతిశ్రీ తెలిపారు. ఆమె ప్రజాశక్తికి పలు అంశాలు వివరించారు.

ప్రశ్న: ప్రతిరోజూ పిహెచ్‌సిలో ఎంత ఓపీ ఉంటుంది? పిహెచ్‌సి పరిధిలో ఎన్ని సబ్ సెంటర్‌లు ఉన్నాయి?

వైద్యాధికారి: ప్రతిరోజూ పిహెచ్‌సిలో 80 నుంచి 100 వరకు ఓపీ ఉంటుంది. పెదపాలపర్రు, కోడూరు, దాకారం, పెయ్యేరు, పేరూరు, వడాలి, చిగురుకోటల్లో ఏడు సబ్ సెంటర్‌లు ఉన్నాయి.

ప్రశ్న: పిహెచ్‌సిలో సిబ్బంది కొరత ఉందా?

వైద్యాధికారి: ముగ్గురు స్టాఫ్ నర్సుల కొరత ఉంది.

ప్రశ్న: కుక్కకాటుకు వ్యాక్సిన్ అందుబాటులో ఉందా?

వైద్యాధికారి: కుక్కకాటుకు వ్యాక్సిన్ అందుబాటులో ఉంది.

ప్రశ్న: ఈ సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

వైద్యాధికారి: వర్షాలు కురుస్తున్న పరిస్థితుల్లో ఎక్కడికక్కడ నీరు నిల్వ ఉండి దోమలు పెరిగిపోతున్నాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉంది. వీటి నుంచి రక్షణగా ఇంట్లో పడుకునే మంచాలకు దోమతెరలు, కాయిల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలి. ఇళ్ల కిటికీలకు దోమల మెష్ ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి సమీపంలో, ఇళ్లలో నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వేడి ఆహారం తీసుకోవాలి. బ్లీచింగ్ చల్లాలి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తున్న వైద్యులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
సామాజిక ఆరోగ్య కేంద్రం
ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా
డా॥ D. భువన జనరల్ సర్జన్, మెడికల్ సూపరింటెండెంట్ CH.C ఆకివీడు
డా॥ A.V.L. గణేశ్వరరావు దంత వైద్యులు CH.C ఆకివీడు
మరియు వైద్య ఆరోగ్య కార్యాలయ సిబ్బంది

SRI KRISHNA HOSPITAL ELURU
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
శ్రీ కృష్ణ హాస్పటల్ 24/7 Emergency Services
విజయబార్ ఎదురుగా, బెండపూడి వారి వీధి, ఆర్.ఆర్.పేట, ఏలూరు - 2
ఫోన్ నెం: 08812 252777, ఎమర్జెన్సీ కొరకు: 91540 69506
Your Health, Our Priority
ఆర్థోపెడిక్ * న్యూరో సర్జరి * ఎండోక్రైనాలజి
న్యూరాలజి * కార్డియాలజి * అప్తమాలజి
గ్యాస్ట్రో ఎంట్రాలజి * రుమటాలజి * యూరాలజి
ఇంటర్వెన్షనల్ రేడియాలజి (వెరికోస్ వీన్స్)
న్యూరో సైక్రియాట్రి * నెఫ్రాలజి
జనరల్ సర్జరి & ల్యాప్రోస్కోపిక్ సర్జరి * గైనకాలజి
జనరల్ మెడిసిన్ & డయాబెటిక్ కేర్
అత్యాధునిక కంప్యూటరైజ్డ్ ల్యాబ్ * డిజిటల్ ఎక్స్‌రే
అంబులెన్స్ * ఫార్మశి నర్సింగ్ సేవలు
డా॥ బి.కృష్ణ గారు చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
మొగళ్ళపు నరసయ్య మెమోరియల్ ఏరియా ఆసుపత్రి
జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ సి.హెచ్. బేబికమల M.B.B.S: D.G.O. సూపరింటెండెంట్
డా॥ వి. రాంబాబు R.M.O.
ఏరియా హాస్పిటల్ డాక్టర్స్ మరియు స్టాఫ్

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
కాగుపాడు, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా
కాగుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్ది ఎల్లవేళలా పేదలకు సత్వరసేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందికి డాక్టర్స్ డే హార్దిక శుభాకాంక్షలు
డా॥ పి. మానస వైద్యాధికారిణి, కాగుపాడు పిహెచ్‌సి ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా
డా॥ ఐ. సాయి అనూష వైద్యాధికారిణి, కాగుపాడు పిహెచ్‌సి ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా
మరియు ఆసుపత్రి, సబ్ సెంటర్ స్టాఫ్, ఇతర సిబ్బంది, ఉద్యోగులు

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ప్రజాశ్రేయస్సు కొరకు రేయింబవళ్లు శ్రమిస్తున్న వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకంక్షలు...
Dr. M. Srinivas Manipati
M.B.B.S.,Medical officer
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, దిగవల్లి

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
వైద్యో నారాయణోహరి అంటారు ప్రాణం పోసేవాడు దేవుడైతే ... ప్రాణాలను నిలబెట్టేవారు వైద్యులు అంటారు.
దైవంగా బావించే వైద్యవృత్తిని ఎంచుకుని మారు మూల "ఏజెన్సీ ప్రజలకు" మెరుగైన వైద్యాన్ని అందిస్తూ,
అందరి మన్ననలు పొందుతున్న వైద్యాధికారులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ కె. దివ్య వైద్యాధికారిణి - 01 ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, రాచన్నగూడెం
డా॥ పి. హేమలత వైద్యాధికారిణి - 01 ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కామయ్యపాలెం
డా॥ బి. గాయత్రి వైద్యాధికారిణి - 01 ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, జీలుగుమిల్లి
డా॥ ఎం. రాగబిందు వైద్యాధికారిణి - 02 ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, రాచన్నగూడెం
డా॥ ఎస్. దిలీప్ సాయిచందు వైద్యాధికారి - 02 ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కామయ్యపాలెం
డా॥ బి. మణికంటేశ్వర్ వైద్యాధికారి - 02 ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, జీలుగుమిల్లి